## శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి హుండీ లెక్కింపు

# రూ.13,57,847లు ఆదాయం



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారి హుండీ లెక్కింపును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ స్వామి వారి హుండీలు తెరచి లెక్కింపు చేయగా రూ.13,57,847లు, అన్నప్రసాదం వితరణ హుండీ ద్వారా రూ.20,850లు నగదు, బంగారు-008 గ్రాములు -500 మిల్లీ గ్రాములు, వెండి - 320 గ్రాములు వచ్చింది. (ఈ మొత్తము తేది.06.3.2024 నుండి తేది.28.03.2024 వరకు అనగా 23 రోజులకు) ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో కమీషనర్, దేవదాయశాఖ, విజయవాడ వారు జారీచేసిన సర్కులర్ ఉత్తర్వులను అనుసరించి ఆలయ కార్యనిర్వహణాధికారి, ధర్మకర్తల మండలి చైర్మన్ మరియు సభ్యులు, దేవదాయశాఖ ప్రతినిధి అనంతపురం వారు, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, మండీ బజార్, గుంతకల్లు బ్రాంచ్ సిబ్బంది, పోలీస్ వారు, హనుమాన్ సేవాసమితి (ఆర్.టి.సి.), గుంతకల్లు, శ్రీ వీరభద్ర సేవాసమితి సభ్యులు, బళ్ళారి వారు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 29 మార్చి 2024 | పేజీలు 13

## జిల్లాకు కియా
# మన బ్రాండ్

- జాకీ పారిపోవడం జగన్‌రెడ్డి బ్రాండ్
- అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సంతకం మెగా డీఎస్సీ పైనే
- దళిత ఓట్లతో అధికారంలోకి వచ్చి దళితుల గొంతు కోసిన ఘనత జగన్‌ది
- వివేకా హత్యపై జగన్ రెడ్డి నంగనాచి కబుర్లు చూస్తుంటే నవ్వొస్తుంది
- జగనాసురవధకు 46 రోజులు
- రాప్తాడు ప్రజాగళం సభలో మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ధ్వజం

అనంతపురం జిల్లాకు కియా పరిశ్రమను తీసుకొచ్చిన బ్రాండ్ తెలుగుదేశం పార్టీదని, జాకీ పరిశ్రమను పారదోలిన బ్రాండ్ జగన్ రెడ్డిదని, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. గురువారం జిల్లాలోని రాప్తాడు నియోజకవర్గం, సింగనమల నియోజక వర్గంలోని బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలో ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా ఆయన అధికార పార్టీపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రానున్నది ప్రజా ప్రభుత్వమని ప్రజలకు మంచి చేయడమే తమ ప్రధాన లక్ష్యంగా కృషి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్

03 పేజీలో





## కార్యకర్తలకు అండగా
# పరిటాల కుటుంబం

### రాప్తాడు ప్రజా గళం సభలో మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు

**కష్ట సమయాల్లో కార్యకర్తలను కాపాడుకొని పార్టీ విజయానికి కృషి**

**తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం**

**ఎన్ని కష్టాలు వచ్చినా పరిటాల కుటుంబం మీ వెంటే**

**చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే మా లక్ష్యం**

**పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించాలని చంద్రబాబుకు విజ్ఞప్తి**

**టిడిపి విజయపరంపర.. రాప్తాడు నుంచే మొదలవుతుందన్న సునీత**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** మా కుటుంబానికి ఎన్ని కష్టాలు వచ్చినా.. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా.. మా ప్రయాణం తెలుగుదేశం పార్టీతోనేనని మరీ ముఖ్యంగా చంద్రబాబును సీఎం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని మాజీ మంత్రి పరిటాల సునీత స్పష్టం చేశారు. రాప్తాడులో జరిగిన ప్రజాగళం సభలో ఆమె మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గానికి టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఎంతో మేలు చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా పేరూరు ప్రాజెక్టుకు 804 కోట్ల రూపాయలు విడుదల చేశారని అన్నారు.

మిగతా 04

# వీడని ఉత్కంఠ..



- తెగని టికెట్ల పంచాయతీ...
- జిల్లాలో పర్యటించినా ప్రకటన చేయని తెదేపా అధినేత చంద్రబాబు...
- ఆశావహుల్లో పెరుగుతున్న ఆందోళన...

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్**

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి అనంతపురం జిల్లాలో పర్యటించినప్పటికీ అనంతపురం అర్బన్, గుంతకల్లు నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేయలేదు. ప్రజా గళం కార్యక్రమంలో రాప్తాడు లేదా బుక్కరాయసముద్రం వేదికగా ఈ రెండు నియోజకవర్గాల అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని టిడిపి పార్టీ వర్గాలు భావించాయి. అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుంచి ఔత్సాహికుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది కానీ తగ్గడం లేదు. రోజుకో సామాజిక సమీకరణ పేరిట అర్బన్ టికెట్ అభ్యర్థిత్వం గింగిరాలు కొడుతోంది.

మిగతా 02



## ముస్లిం మైనార్టీల సంక్షేమానికి
# కృషి చేసింది వైఎస్ఆర్

- ముస్లిం మైనార్టీల మరింత అభివృద్ధికోసం ముఖ్యమంత్రి జగన్ కృషి
- ప్రచార కార్యక్రమంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్

**కదిరి, మేజర్ న్యూస్ :** ముస్లిం మైనార్టీల సంక్షేమానికి వారి అభివృద్ధికి కృషి చేయడంతో పాటు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత దేవేంద్రత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కిందని, ఆయన తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముస్లిం మైనార్టీల అభివృద్ధికి మరింతగా కృషి చేస్తున్నట్లు కదిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి ఎస్ మక్బుల్ హమ్మద్ పేర్కొన్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం కదిరి రూరల్ మండల పరిధిలోని పట్నం పంచాయతీ

మిగతా 2లో

## గుండ్లకొండలో హతమార్చి...
# పామిడిలో పడేశారు..!



- ప్రాణం తీసిన వివాహేతర సంబంధం
- భార్య, కుమారుడి చేతిలో వ్యక్తి హతం
- నెలన్నర తర్వాత వెలుగు చూసిన హత్య



**పెద్దవడుగూరు మార్చి 28 (మేజర్ న్యూస్):**

కర్నూలు జిల్లా దేవనకొండ మండలం గుండ్లకొండ గ్రామానికి చెందిన పల్లె లక్ష్మన్న(55)ను కుటుంబ సభ్యులే హతమార్చిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. లక్ష్మన్న ను గుండ్లకొండలో హతమార్చి పామిడి పెన్నానది ఒడ్డున పడేశారు. ఈ విషయం దాదాపు 41రోజుల తర్వాత గురువారం వెలుగులోకి వచ్చింది. దేవనకొండ సీఐ శ్రీనివాసులు వివరాల మేరకు... గుండ్లకొండ గ్రామానికి చెందిన పల్లె లక్ష్మన్న, పద్మావతి వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. లక్ష్మన్నకు ఒక కుమారుడు, ఒక కుమార్తె సంతానం. పద్మావతిది పత్తికొండ

మిగతా 03

## అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం : ధర్మతేజ గౌడ్



**గుత్తి, మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో మృతి చెందిన టిడిపి సీనియర్ నాయకులు వడ్డే పెద్దయ్య కుటుంబ సభ్యులు అధైర్య పడొద్దని తెలుగుదేశం పార్టీ తో పాటు రామగౌని కుటుంబ ఎల్లప్పుడు అండగా ఉంటుందని గుంతకల్లు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇంచార్జ్ ఆర్ జితేంద్ర గౌడ్ తనయుడు యువనాయకులు ధర్మతేజ గౌడ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని టి.కొత్తపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు మృతి చెందిన విషయం తెలుసుకున్న ధర్మతేజ గౌడ్ గురువారం స్వగ్రామానికి వేళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళాలు అర్పించి వారి కుటుంబ సభ్యలను పరామర్శించారు. వడ్డే పెద్దయ్య టిడిపి పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనే వారు అయన మృతి చెందడం చాలా బాధకారం అన్నారు. సమస్యలు ఎదైనా ఉంటే తమ దృష్టికి తీసుకోసై టిడిపి పార్టీ తరుపున తము సహయ సహకారాన్ని అందించేందుకు సిద్దంగా ఉంటామన్నారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, పల్లా సాంబ శివ యాథవ్, వెంకట రమణ, మండల నాయకులు అయన వెంట ఉన్నారు.

## మహిళలకు పెద్ద పీట వేసింది తెలుగుదేశం పార్టీ
## ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబం



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా అనంతపురం జిల్లా శెట్టూరు మండలం అనుంపల్లి, కనుకూరు గ్రామాల్లో అమిలినేని సురేంద్రబాబు సోదరి రాధా మాధవి, సోదరుడు ఎర్రిస్వామి కుటుంబ సభ్యులు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృత పర్యటన చేపట్టి ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ మహిళలకు పెద్ద పీట వేసిందని అధికారంలోకి రాగానే మహాశక్తి పథకాల ద్వారా అనేక సంక్షేమ పథకాలు అందుతాయని, చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తారని అందుకు ప్రతి ఒక్కరూ అమిలినేని సురేంద్ర బాబుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి కాలవ సతీమణి విజయలక్ష్మి



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** గుమ్మగట్ట మండలంలో పలు గ్రామాల్లో వివిధ వివాహ శుభ కార్యక్రమంలో మాజీమంత్రి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు సతీమణి విజయలక్ష్మి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ శుభ కార్యక్రమంలో అనిల్, గుమ్మగట్ట మండల క్లస్టర్ ఇంచార్జ్ కాలువ సన్నన్న, కెపి దొడ్డి నాగరాజు, వీరాపురం సర్పంచ్ నాగరాజు, సత్యనారాయణ, గంగాధర, బేలోడు సంజీవ పై దొడ్డి రాజు, బంజాబయ్య, మేకల తిప్పేస్వామి, గలగల లోకేష్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మెట్టు విశ్వనాథ్ రెడ్డి

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని గుమ్మగట్ట మండలం దేవరెడ్డి పల్లి గ్రామం వాస్తువ్యులు జి నాగరాజు కుమార్తె లావణ్య మరియు హులిరాజు వివాహానికి రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ యువ నాయకుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్లు పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి బాసటగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** పేదరికంతో విద్యకు దూరం కాకూడదన్న బద్దే నాయక్ నినాదమే విద్యార్థులకు వరంగా పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారు. ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దెనాయక్ నేడు ఎంతో మంది అభాగ్యులకు చేయూత అందిస్తున్నారు. పేదరికంతో విద్య కు దూరం కాకూడదు అన్న బద్దే నాయక్ నినాదం నేడు విద్యార్థులకు వరంగా మారింది. ఇందులో భాగంగానే కంబదూరు మండలం ఓబగానిపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన సిరాజ్ భాష, మల్లికాబేగం లకు ఇద్దరు కుమార్తెలు మొదటి కుమార్తెకు వివాహం అయింది. రెండవ కుమార్తె తస్లీమ్ అనంతపురం పట్టణంలో ఓ కళాశాలలో బి ఫార్మసీ చివరి సంవత్సరం చదువుతోంది. ఏప్రిల్ 15 నుండి పరీక్షలు ఉన్నాయి. ఆ పరీక్షలు రాయాలంటే గురువారం సాయంత్రం లోపల ఫీజు కడితేనే అనుమతిస్తామని చెప్పగా ఫీజు కట్టలేని స్థితిలో ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ ను గురువారం సంప్రదించగా ట్రస్ట్ ఛైర్మెన్ బద్దెనాయక్ నేరుగా కళాశాల అకౌంట్ కు చెక్ ద్వారా రూ.22,000లు జమచేసి రిసిప్ట్ విద్యార్థిని తస్లీమ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సురేష్, సాయినాథ్, లోకేష్, అచ్యుత్ పాల్గొన్నారు. ం

### వైసిపి ప్రభుత్వాన్ని
## మరోసారి ఆశీర్వదించండి
### బ్రాహ్మణపల్లి తండాలో ఇంటింటికి విశ్వన్న కార్యక్రమం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదిస్తే పేద ప్రజలకు సంక్షేమం అభివృద్ధి మరింత జరుగుతుందని మండల వైసీపీ నాయకులు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని రమనేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బ్రాహ్మణపల్లి తండాలో మండల వైసీపీ నాయకులు గ్రామ నాయకులతో కలిసి ఇంటింటికీ మన విశ్వన్న ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా మండల వైసీపీ నాయకులకు గ్రామ నాయకులు ఘన స్వాగతం పలికారు. నాయకులు, గ్రామ నాయకులు తో కలిసి ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వంలో ఇప్పటివరకు వివిధ సంక్షేమ పథకాలు ద్వారా ఏ మేరకు లబ్ధి చేకూరిందో తెలుపుతూ మరోసారి జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లు అభ్యర్థించారు. ప్రతి ఇంటికి జగనన్న సంక్షేమ పథకాలకు మీకోసం 125సార్లు బటన్ నొక్కారని మీరు ముఖ్యమంత్రి జగన్ కి ఒక బటన్ విశ్వేశ్వర రెడ్డి ఒక బటన్ నొక్కి ఎమ్మెల్యేగా గెలిపించాలని కరపత్రాలు ఇచ్చి ఓట్లు అడగడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న, కన్వీనర్ మచ్చన్న, జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, సర్పంచ్ రమేష్, కరుణాకర్, బాబు రెడ్డి, తిప్పేస్వామి, పాతన్న, అనిల్, మల్లికార్జున, మారెన్న, తిమ్మప్ప, ధనుంజయ, వీరాంజి, శ్రీరాములు, సన్నప్ప, నారాయణస్వామి స్థానిక నాయకులు వేణుగోపాల్ మాజీ సర్పంచ్ కమీల్యనాయక్, రాజు నాయక్, గోపాల్ నాయక్, తావుర్య నాయక్, కృష్ణ నాయక్, అంగడిరాజు, తిప్పేస్వామి నాయక్, రాజు నాయక్, వీ రమేష్ నాయక్, ఎన్ఎస్ రాజు నాయక్, లక్ష్మ నాయక్, శంకర్ నాయక్, రవి నాయక్, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## వృద్ధాశ్రమంలో ప్లేట్లు పంపిణీ



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని కమల పాడు రోడ్డులో ఉన్న వృద్ధాశ్రమంలో గురువారం జమ్మలమడుగుకు చెందిన డేవిడ్ వృద్ధులకు ప్లేట్లను పంపిణీ చేశారు. భోజనం సమయంలో ఇబ్బందులు పడకుండా వారికి అవసరమవుతాయని పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన జేసీ అస్మిత్ రెడ్డి



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని చౌడేశ్వరి కళ్యాణ మండపంలో జరిగిన వివాహానికి గురువారం తాడిపత్రి తెలుగుదేశం ఇంచార్జ్ జెసి అస్మిత్ రెడ్డి హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

## ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కృషి చేసింది వైఎస్ఆర్

మొదటి పేజీ తరువాయి

ఏటిగడ్డ తండా వీరేపల్లి పేట రాజవారి పల్లి తండాలలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని కొనసాగిం చారు. వచ్చా ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. తాను కదిరి ఎమ్మెల్యేగా ఎన్నికైతే న్యూ వర్గ అభివృద్ధితోపాటు అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడతానని పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ముస్లిం మైనార్టీల పై కపట ప్రేమ, చూపుతున్నారని విమర్శించారు. ఆయన ఏనాడు మైనార్టీల సంక్షేమానికి పాటుపడింది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి, జడ్పిటిసి రాధాకృష్ణ నాయక్ , కన్వీనర్ ప్రకాష్, సర్పంచ్ చలపతి నాయక్, ఎంపీటీసీ ఆనంద్ నాయక్, నాయకులు సుధీర్ రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# వీడని ఉత్కంఠ...

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలోనే అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో బలమైన ఓట్ బ్యాంక్ కలిగి ఉన్న బలిజలు, ముస్లిం మైనార్టీలు సమావేశాలు నిర్వహించి పార్టీ అధిష్టానం పై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేసినప్పటికీ టిడిపి అధినేత చంద్రబాబు ఎటూ మొగ్గు చూపడం లేదు. గుంతకల్ నియోజకవర్గం లో టికెట్ గుమ్మనూరు జయరాం లేదా మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ మధ్య దువ్వుచులాడుతోంది. కనీసం గుంతకల్ నియోజకవర్గ టికెట్ ప్రకటనైన జరుగుతుందని భావించారు. తీరా అధినేత చంద్రబాబు నాయుడు రెండు సభల్లో అనంతపురం, గుంతకల్లు నియోజకవర్గం టికెట్ ప్రస్తావనే లేకుండా ప్రసంగాన్ని ముగించడంతో ఉత్కంఠ వీడడం లేదు. రోజులు గడుస్తున్న.. ఎన్నికల సమయం సమీపిస్తున్న.. అధినేత నాన్చుడు వ్యవహారంతో ఆశావహుల్లో ఆందోళన మరింత తీవ్రతరం అవుతోంది.

## ఎంపీపీ ఉమాదేవి దంపతులకు సన్మానం



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలో గత 11 రోజులుగా శ్రీ లక్ష్మీ శివ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు విజయవం తంగా జరగడంతో అందుకు పూర్తి సహాయ సహకారాలు అందించిన వైసిపి ఎంపీపీ ఉమాదేవి బొంబాయి రమేష్ నాయుడును గురువారం లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రధానార్చకులు హరికృష్ణ శర్మ శాలువా కప్పి సన్మానం చేశారు. అలాగే ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్, ఆలయ ధర్మకర్తకు రామిరెడ్డిని సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో దుర్గాప్రసాద్. భాస్కర్ రెడ్డి, బాల్రెడ్డి, అవుకు నాగరాజు, దూద్వలి, కోట చౌదరి పాల్గొన్నారు.

## 30న ఎన్ఐపి ఎండ్ లైన్ టెస్ట్..

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సందాలకుల వారి ఉత్తర్వుల మేర కు ఎల్ఐపి ఎండ్ లైన్ టెస్ట్ ను మార్చి 30వ తేదీ శనివారం నిర్వహించాలని మండల విద్యాధికారులకు ప్రధానోపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి, సమగ్ర శిక్ష అదనపు పతక సమన్వయకర్త వరప్రసాద్ రావు లు సూచించారు. రాష్ట్ర కార్యాలయం నుండి పంపిన ప్రశ్న పత్రాలను ఉపయోగించి 6, 7, 8 తరగతులకు తెలుగు ఇంగ్లీష్ మ్యాథ్స్ సైన్స్ సోషల్ సబ్జెక్టుల నందు అన్ని రకాల ప్రభుత్వ మేనేజ్మెంట్ స్కూల్స్ లో సంబంధిత సబ్జెక్టు టీచర్లు పరీక్ష నిర్వహించి రికార్డులను నమోదు చేయాలన్నారు. ఐఎఫ్పిలు స్మార్ట్ టీవీలు ఉన్న పాఠశాలల్లో ప్రశ్నాపత్రాన్ని డిజిటల్ రూపంలో చూయించి పరీక్ష రాయించాలని సూచించారు. మండల విద్యాధికారులు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యా యులు ప్రతి పాఠశాలలోనూ పరీక్ష నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి, నిర్లక్ష్యం వహించకుండా పరీక్ష నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.



చంద్రబాబుకు పుష్పగుచ్చం అందజేస్తున్న జనసేన ఈశ్వర్

## టిడిపి అధినేత చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన ఉపాధ్యక్షులు ఈశ్వర్

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా గురువారం బుక్కరాయసముద్రం బస్టాండ్ సర్కిల్లో ప్రజా గళం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా ఉపాధ్య క్షులు అంకె ఈశ్వర్ చంద్రబాబు నాయుడు ను మర్యాదపూ ర్వకంగా కలిశారు. జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్డీఏ కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని చంద్రబాబు సూచించారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలే శిరోధార్యంగా తాము పనిచేస్తున్నట్లు ఈశ్వర్ పేర్కొన్నారు.

## గుండ్లకొండలో హతమార్చి...
# పామిడిలో పడేశారు..!

మొదటి పేజీ తరువాయి

మండలం చక్రాల గ్రామం పుట్టినిల్లు. భార్యభర్తలైన పల్లె లక్ష్మన్న, పద్మావతి తరచూ గొడవపడే వారన్నారు. అలిగి పద్మావతి పుట్టింటికి వెళ్లేదన్నారు. చక్రాల గ్రామానికి చెందిన బోయ మల్లయ్యతో పద్మావతికి అక్రమ సంబంధం ఏర్పడిందన్నారు. లక్ష్మన్న భార్యపై అనుమానం పెంచుకొని మద్యానికి బానిసై వేధించేవాడన్నారు. ఎలాగైనా భర్తను హతమార్చాలని కుమారుడు పల్లె వెంకటేష్, ప్రియుడు బోయ మల్లయ్యతో కలిసి పథకం వేసిందన్నారు. అందులో భాగంగానే ఫిబ్రవరి 16న రాత్రి చిత్రాన్నంలో నిద్రమాత్రలు కలిపిందన్నారు. ఆ చిత్రాన్నం తిన్న పల్లె లక్ష్మన్న మత్తులోకి వెళ్లగా పథకం ప్రకారం కుమారుడు, ప్రియుడుతో కలిసి ఉరివేసిందన్నారు. చనిపోయిన తరువాత కారులో పల్లె లక్ష్మన్న మృతదేహాన్ని తీసుకువచ్చి పామిడి పెన్నానది ఒడ్డున కంపచెట్లల్లో పారేశారన్నారు. హత్యగావించిన దాదాపు నెలరోజులకు తన తండ్రి పల్లె లక్ష్మన్న కనిపించడం లేదని కుమారుడు పల్లె వెంకటేష్ దేవనకొండ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. పోలీసులు భార్య, కుమారుడుని తమదైన శైలిలో విచారించగా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయన్నారు. విషయం తెలుసు కున్న దేవనకొండ సీఐ శ్రీనివాసులు తన సిబ్బందితో పామిడి పెన్నానది ఒడ్డున గల ఓ మామిడితోట సరిహద్దులో వెతుకగా అప్పటికే శరీరం కుళ్లిపోయి వాసవసు న్న మృతుని కళేబరం కనిపించింది. దీంతో అక్కడనే ఆ మృతదేహానికి పోస్టు మార్టం నిర్వహించి పంచనామా చేపట్టారు. ఈ సంఘటనకు పాల్పడిన భార్య పల్లె పద్మావతి, కుమారుడు పల్లె వెంకటేష్, బోయ మల్లయ్య అరెస్టు చేశామన్నారు. అలాగే కారు, మూడు సెల్ఫోన్లను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

## సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ, విజయవాడ ఆదేశాల మేరకు స్థానిక ఎంపిడివో కార్యాలయలో గురువారం మండలం లోని 14 గ్రామ సచివాలయాలలో పనిచేయుచున్న వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్‌లతో (ఎన్నికల ప్రవర్తనా నియమావళి నియమ నిబంధనలలకు లోబడి- ఎంసిసి) ఏప్రిల్ -2024 , మే -2024 మరియు జూన్ - 2024 నెలలలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంపై (ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి) వెలువడిన మార్గదర్శకాలను ఎంపిడివో సుబ్బ రాజు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ దస్తగిరి, హరిత, హరి బాబు, సాయిరాం, రామ్మోహన్, వెంకట నారాయణ, శివప్ప, శివ రుద్ర, దేవేంద్ర, అమర్ నాథ్ తదితరులు పాల్గొనడం జరిగినది.

## బడి పిల్లలు వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వేసవి ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో బడి పిల్లలు వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ పి. వి అనికేత్, ఆరోగ్య విద్యా బోధకులు యు. వెంకటరమణ అన్నారు. మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నింబగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం డాక్టర్ పి.వి అనికేత ఆధ్వర్యంలో బడి పిల్లలకు వడదెబ్బ పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేసవి ఎండలు పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో విద్యార్థులు ఆరుబయట ఆడుకోవడం, ఎండలో తిరగడం వలన వడదెబ్బ సోకే ప్రమాదం పొంచి ఉందని సూచించారు. బడి పిల్లలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండలో తిరగకుండా జాగ్రత్తగా మసలుకోవాలన్నారు. . ఒడదెబ్బ సోకిన బాధితులు సకాలంలో ప్రాథమిక చికిత్స తీసుకోకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ప్రాణాపాయం లేకపోలేదని గుర్తు చేశారు. గంట లేదా అరగంటకు ఒకసారి ఒక గ్లాసు మంచినీరు తాగాలని, ఎవరైనా వడదెబ్బకు గురైనట్లయితే వారిని నీడ ప్రాంతానికి తరలించి, గాలి తగిలే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తడి బట్టను చల్లటి నీరులో ఉంచి శరీరమంతా తుడవాలని, ఒకవేళ వ్యక్తి స్పృహ కోల్పోయినట్లయితే ఎటువంటి ద్రావణాన్ని త్రాగించరాదని, వెంటనే 108 వాహనంలో ఆసుపత్రికి తరలించాలని చెప్పారు. వడదెబ్బతో శరీరంలో నీటి శాతం తగ్గిపోవడం వల్ల శరీరంలోని వివిధ అవయవాలు పాడైపోయే అవకాశం ఉందని, గ్రామంలో ఆరోగ్య కేంద్రం, అంగన్వాడి కేంద్రంలో ఓఆర్ఎస్ పాకెట్లు ఉచితంగా లభిస్తాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒక లీటర్ నీటిలో ఒక ఓ ఆర్ ఎస్ పాకెట్ కరిగించి ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని బాధితులు తాగాలని దిశా నిర్దేశం చేశారు. లేదంటే ఇంటిలోనే చిటికెడు ఉప్పు చక్కెర కరిగించి ఆ నీటిని సేవించినట్లయితే శరీరం కోల్పోయిన లవణాలను తిరిగి పొంది ప్రాణాపాయం తగ్గుతుందని తెలిపారు. వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీలు ఎవడదెబ్బ సోకకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని ఆరోగ్య విద్యా బోధకులు యు. వెంకటరమణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఆరోగ్య సహాయకులు ప్రసాదరావు, ఏఎన్ఎం నాగమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాకు కియా మన బ్రాండ్

మొదటి పేజీ తరువాయి

రానున్న ఎన్నికలు మన భవిష్యత్తు మన పిల్లల భవిష్యత్తును మార్చే ఎన్నికలని తెలియజేశారు. ప్రజా కలం సభకు విచ్చేసిన ప్రజా ఉధృతిని చూస్తుంటే మే 13న జరిగే ప్రజా సునామీ కళ్ళకు కనిపిస్తోందన్నారు. గడిచిన ఐదేళ్ల కాలంలో రాష్ట్రానికి రాష్ట్రంలోని ప్రజలకు జరిగిన అన్యాయాన్ని నెమరు వేసుకొని ఓటర్లు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. నరకాసుర వధ చేసి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి మరో 46 రోజులు గడువు మాత్రమే ఉందని తెలియజేశారు. బటన్ నొక్కి జగన్ రెడ్డి వేస్తున్నది ఎంత బొక్కుతున్నది ఎంతో సమాధానం చెప్పాలని కోరారు. ఐదేళ్ల కాలంలో జరిగిన అన్యాయం ప్రజలకు జరిగిన దోపిడీ గురించి ప్రతి ఇంట్లో చర్చ జరిగేలా కార్యకర్తలు ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. సంక్షేమం పేరుతో పది రూపాయలు ఇచ్చి వంద రూపాయిలు లాగేసుకుంటున్న జలగ ఈ జగన్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కరెంటు చార్జీలు తగ్గిస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వరుసగా పెంచుకుంటూ పోయాడన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో 200 ఉన్న కరెంటు బిల్లు ఇప్పుడు 1000 అయ్యిందన్నారు. దీని గురించి ప్రజలకు వివరించాలని కార్యకర్తలను సూచించారు. పెట్రోల్ డీజిల్ ధరలు ఆర్టీసీ చార్జీలు పెరిగాయి ఎంతలా పెరిగాయో ప్రజలు ఆలోచించాలన్నారు. గతంలో మద్యం క్వార్టర్ 60 ఉంటే ప్రస్తుతం 200 చేశాడన్నారు. ధరలు పెంచి పేదల రక్తం తాగుతూ తాడేపల్లి కొంప నింపుకుంటున్నాడని మండిపడ్డారు. కల్తీ మద్యం తాగి ప్రజల ప్రాణాలు పోతున్నాయని రేట్ పెంచుకుంటూ పోవడం ద్వారా మధ్య నిషేధం చేస్తానంటూ ప్రజల చెవిలో పూలు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాడన్నారు. వీరోచితంగా పోరాడే యువత మన రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఉన్నారన్నారు. యువత మన రాష్ట్రంలో జాబ్ క్యాలెండర్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మెగా డీఎస్సీ పేరుతో ఒక్క జాబ్ కూడా అందించలేదని తెలిపారు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేని వ్యక్తి ముఖ్యమంత్రిగా అర్హుడేనా అని ప్రశ్నించారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే పెట్టుబడులు వస్తాయన్నారు. పరిశ్రమలు వస్తాయని ఉద్యోగాలు వస్తాయని యువతను మోసం చేసిన మామ జగన్ మామ అని మండిపడ్డారు. రాష్ట్రంలో అనంతపురం జిల్లాకు కియాను తీసుకొచ్చిన ఘనత తమదని, జాకీ జిల్లా నుంచి పారిపోయిందంటే అది జగన్ రెడ్డి బ్రాండ్ అని పెట్టుబడును తరిమేయడం జగన్ పని అని పెట్టుబడులు ఆకర్షించి యువతకు ఉద్యోగాలు ఇవ్వడం తమ బ్రాండ్ అని తెలియజేశారు. ముఖ్యమంత్రిగా తన తొలి సంతకం మెగా డీఎస్సీ పైనే అని ఆయన హామీ ఇచ్చారు.రాష్ట్రంలోని పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని గంజాయి మద్యం డ్రగ్స్ తెచ్చి యువత జీవితాలను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ఓటింగ్ రోజున గ్రామాలన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునేందుకు ప్రజలు ఏకమై తెలుగుదేశం పార్టీని విజయాన్ని అందించాలని కోరారు. మన భవిష్యత్తు కోసం పనిచేయాలని కోరారు. రాష్ట్రానికి తీరని అన్యాయం చేసి సర్వనాశనం చేసిన జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి తరిమికొట్టి రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఇంటింటికి వెళ్లి గుర్తుకి ఓటు వేయించేలా ఒప్పించాలని భవిష్యత్తుకు గ్యారంటీ కల్పించాలని కోరారు. జగన్ రెడ్డి చేసిన అన్యాయానికి ప్రతి వర్గం నష్టపోయిందన్నారు. రైతులు వ్యాపారులు కూలీలు ట్రాన్స్పోర్ట్ రంగం పూర్తిగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన ప్రతి రంగం అభివృద్ధిలోకి రావాలంటే లాభాల్లోకి రావాలంటే తిరిగి తెలుగుదేశం అధికారంలోకి రావాలన్నారు. దళితులకు న్యాయం చేస్తానని అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి దళితుల గొంతు కోశాడని వారిని దగా చేశాడన్నారు. దళితుల కోసం అమలు చేసిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసిన దౌర్భాగ్యుడు జగన్ అని మండిపడ్డారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి దళితులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. రాష్ట్రంలోని కార్పొరేషన్ లను పూర్తిగా నిర్వీర్యం చేసి ఆయా వర్గాలకు తీవ్ర నష్టం కలిగించారని తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కీం కులాంతర వివాహాలు సహా అన్ని దళిత పథకాలు రద్దు చేశాడన్నారు.
విదేశాల్లో చదువుకునే వారికి అంబేద్కర్ విదేశీ విద్య తీసుకొస్తే అంబేద్కర్ పేరు తీసి ఈ దుర్మార్గుడి పేరు పెట్టుకున్నాడన్నారు.



దళితులకు కనీస స్వాతంత్రం లేదని మండిపడ్డారు. వారు కనీసం నిలబడి మాట్లాడలేని పరిస్థితిని అహంకారంతో దాడులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారన్నారు. 6 వేలకు పైగా తప్పుడు కేసులు పెట్టి 108 మంది దళితుల్ని హత్య చేశారన్నారు. కాకినాడలో ఏకంగా వైసీపీ ఎమ్మెల్సీ దళితుడిని చంపి డోర్ డెలివరీ చేస్తే హంతకుడి భుజాలపై చేతులేసుకుని ప్రోత్సహిస్తున్నాడు అన్నారు.
తెలుగుదేశం పార్టీకి వెన్నెముక బీసీలు అని స్పష్టం చేశారు. వారికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ రుణపడి ఉంటుందన్నారు. భవిష్యత్తులో అన్ని రకాలుగా ప్రోత్సహించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బీసీలకు అమలు చేసిన 30కి పైగా పథకాలను రద్దు చేశాడన్నారు. బీసీల కోసం తీసుకొచ్చిన ఆదరణ కార్పొరేషన్ రుణాలు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను కోతతో ఎవరు చేయనంతటి దగ చేశారని తెలిపారు. అందుకే 50 ఏళ్లు దాటిన ప్రతి బీసీకి పెన్షన్ ఇచ్చి అండగా నిలుస్తానని హామీ ఇస్తున్నానన్నారు. నిన్న పులివెందులకు వచ్చిన జగన్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నాడు అన్నారు. బాబాయిని గొడ్డలి వేటు వేసి చంపి నాటకాలు ఆడుతున్నాడని తెలిపారు. తన సొంత చానల్లో గుండెపోటు అని కాదు రక్తపు వంతులు అని ఆ తర్వాత గొడ్డలి కోర్టు అని స్పష్టం చేశారన్నారు. తర్వాత బెంగళూరులో ఆస్తికి సంబంధించి సెటిల్మెంటే హత్యకు కారణమని తెలిపారని తెలిపారు. అప్పట్లో ఏపీ పోలీసులపై నమ్మకం లేదని శ్రీదేవి విచారణ కావాలన్నాడు. హైకోర్టుకు వెళ్లి గ్యాగ్ ఆర్డర్ తెచ్చుకున్నాడు. అధికారంలోకి రాగానే సిబిఐ విచారణ వద్దు అంటూ వేసిన పిటిషన్ విత్ డ్రా చేసుకున్నాడని తెలిపారు. కానీ సునీత పోరాటం ఆపలేదని తండ్రి హంతకుల్ని పట్టుకోవాల్సిందేనని పోరాడిందన్నారు.
జగన్ రెడ్డి ఒంటరివాడు కాదని రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడానికి కంకణం కట్టుకున్న మానసిక రోగి అని మండిపడ్డారు. రాష్ట్రంలో దారుణమైన రోడ్లు చూస్తే జగన్ రెడ్డి గుర్తుకొస్తాడన్నారు. పాడుబడిన రాజధాని చూస్తే ఆయనే గుర్తుకు వస్తారని తెలిపారు. ప్రజల జీవితాలను నాశనం చేసిన వాడంటే జగన్ రెడ్డి గుర్తొస్తాడన్నారు. ఉచితంగా లభించే ఇసుకను డబ్బులు పెట్టి కొనుగోలు చేసే స్థితికి దిగజార్చారని మండిపడ్డారు. రాప్తాడు నియోజకవర్గంలో కనీసం ఇసుక లభించడం లేదని దీనికి ప్రస్తుత ప్రభుత్వమే కారణమంటూ తెలిపారు. అన్ని వర్గాలను సర్వనాశనం చేసి మానసిక సంతోషాన్ని ఆయన పొందుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజలను దోచుకోవడం తాను దాచుకోవడమే ప్రధాన లక్ష్యం అన్నారు. జగన్మోహన్ రెడ్డి రాయలసీమ ద్రోహి అని రాయలసీమలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదన్నారు. సీమ ప్రాజెక్టుల కోసం తాను 12 వేల కోట్లు ఖర్చు చేస్తే హంద్రీనీవా కోసమే ఏకంగా 5800 కోట్లు ఖర్చు చేసి జీడిపల్లి చెర్లోపల్లి మారాలా గొల్లపల్లి రిజర్వాయర్లు పూర్తిచేసి అనంతపురం జిల్లాకు నీరు ఇచ్చానన్నారు. జిల్లాలో నీళ్లు ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లాకు నీరు ఇచ్చామని తెలిపారు. జిల్లాను కష్టాల నుంచి గట్టెక్కించేందుకు పెద్ద ఎత్తున కృషి చేశామన్నారు. సీమకు నీళు వస్తే రత్నాల సీమగా మారుతుందన్నారు. కృష్ణ గోదావరి జలాలు రాయలసీమకు తీసుకొచ్చి అన్ని చెరువులు నింపి సీమను సస్యశ్యామలం చేయాలనేదే తన ఆశయమని తెలియజేశారు. ప్రజల ఆశీర్వాదం ఉంటే ప్రతి ఎకరాకు నీరిచ్చే బాధ్యత తాను తీసుకుంటానని తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి అహంకారాన్ని తొక్కేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మే 13 తర్వాత జగన్ రెడ్డి అహంకారం పూర్తిగా కూలిపోతుందన్నారు. తాడేపల్లి ప్యాలెస్ ను బద్దలు కొడతామని తెలియజేశారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. మేధావులు సామాజికవేత్తలు రాష్ట్రంలోని ఆడబిడ్డలు ఆలోచించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ఓటు వేసి రాష్ట్ర భవిష్యత్తు కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం,కార్యవర్గం ఎన్నిక



**అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా సమావేశము తేది: 28 న షాదిఖానా, వినాయక సర్కిల్, నందు జరిగినది, ఈ సమావేశమునకు రాష్ట్ర శాఖ కార్యవర్గం సభ్యులు రఘురామ నాయుడు, రమేష్, అధ్యకుడు, కడప జిల్లా మరియు గోపికృష్ణ, అధ్యక్షుడు అనంతపురము వారు హాజరు అయినారు, ఈ సమావేశము నందు జిల్లా కార్యవర్గం ఎంపిక జరిగినది, ఈ ఎన్నికలకు జిల్లా వ్యాప్తము వున్న తాలుక కార్యవర్గం సభ్యులు హాజరైనారు, వీరు అందరు ఏకగ్రీవంగా జిల్లా కార్యవర్గంను ఎన్నుకోన డము జరిగినది, రఘురామ నాయుడు, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు, ఎన్నికల అధికారిగా వ్యహరించడము జరిగినది. ఈ ఎన్నికల యందు సూపరింటెండంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్.విశ్వతేజ, జిల్లా ఉపాధయక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగినది.

# ప్రకాష్‌రెడ్డికి షాక్

**రాప్తాడు నియోజకవర్గంలో వైసిపి నుంచి టిడిపిలోకి భారీ చేరికలు**

**చంద్రబాబు సమక్షంలో ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి షాక్ ఇచ్చిన వైసీపీ నాయకులు**

**వైసిపిని వీడిన పార్టీ సీనియర్ నాయకులు**

**చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన ఆత్మకూరు మండల నాయకులు**

**ప్రకాష్ రెడ్డి తీరుతో విసిగిపోయి పార్టీని వీడినట్లు తెలిపిన నాయకులు**



అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి చంద్రబాబు సమక్షంలోనే సొంత మండల నాయకులు షాక్ ఇచ్చారు. ప్రజా గళం కార్యక్రమంలో భాగంగా రాప్తాడుకు వచ్చిన చంద్రబాబు సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన వైసీపీ నాయకులు ఆవుల మాధవ రెడ్డి, ఎస్.శివారెడ్డి, సి.భూసిరెడ్డి, ఏ.శ్రీరామ్ రెడ్డి, ఏ.పోతిరెడ్డి, జి. వెంకట్రామిరెడ్డి తదితరులు పరిటాల సునీత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ చంద్రబాబు స్వయంగా కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. గత 40 సంవత్సరాలుగా వీరంతా కాంగ్రెస్, వైసిపిలలో ఉన్నారు. అయితే ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తీరుతో విసిగిపోయి తాము తెలుగుదేశం పార్టీలో చేరినట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీలో తమలాంటి వారికి గౌరవం ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా చంద్రబాబు కూడా వారికి హామీ ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడి పని చేయాలని మీకు సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా రాప్తాడులో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తామని వారు అన్నారు. పార్టీలోకి వచ్చిన నాయకులకు పలువురు సీనియర్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు.





# కార్యకర్తలకు అండగా పరిటాల కుటుంబం

మొదటి పేజీ తరువాయి

అయితే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ప్రాజెక్టును పూర్తిగా పక్కకు పెట్టేసారన్నారు. కనీసం రైతులకు పరిహారం ఇచ్చిన పాపాన కూడా పోలేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కచ్చితంగా రైతులకు న్యాయం చేస్తామన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి రాప్తాడు వేదికగా నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని అలా చేయకపోతే మీసం తీయించుకుంటానని సవాల్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రకాష్ రెడ్డి దానికి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక రాప్తాడు నియోజకవర్గంలోనే అత్యదికంగా కేసులు పెట్టారని... అయినప్పటికీ పార్టీ శ్రేణులు ఎక్కడా వెనక్కు తగ్గకుండా పనిచేస్తున్నామని సునీత అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుల అవినీతి వలన అభివృద్ధి ఆమడ దూరం పోయిందని విమర్శలు చేశారు. జాకీ పరిశ్రమను బెదిరించడం వలన వారు ఆ పరిశ్రమను హైదరాబాద్ తీసుకెళ్లారని అన్నారు. రాక్రీటు సంస్థ ద్వారా ఇళ్లు నిర్మిస్తామని.. సుమారు 200 కోట్ల రూపాయల వరకు అక్రమాలకు పాల్పడి పేదలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. 2019 ఎన్నికలకు ముందు ప్రకాష్ రెడ్డి తాను చినిగిన బట్టలు వేసుకున్నానని... తన పరిస్థితి బాగాలేదని ఈసారి ఎన్నికల్లో గెలవకపోతే నా ఫోటోకు దండ వేయాలంటూ సానుభూతి మాటలు మాట్లాడారన్నారు. ఆ ఎన్నికల్లో వైసిపి నాయకులు కష్టపడి గెలిపిస్తే వారిని దారుణంగా మోసం చేశాడన్నారు. కనీసం వారిని ఇంట్లో అడుగుపెట్టనిచ్చిన పరిస్థితి కూడా లేదన్నారు. వందల కోట్లు సంపాదించుకొని కార్యకర్తలను విస్మరించిన వ్యక్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం వైసీపీ వారే ప్రకాష్ రెడ్డికి వ్యతిరేకంగా మారారన్నారు. మరోవైపు నియోజకవర్గంలో సమస్యలను అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. తాము ప్రచారానికి వెళ్లిన సమయంలో అనేక సమస్యలు తమ దృష్టికి తీసుకొచ్చారని.. వాటిని పరిష్కరించే బాధ్యత కూడా మనపై ఉందన్నారు. ముఖ్యంగా రేషన్ కార్డులు, తొలగింపు సంక్షేమ పథకాలు అందకుండా చేయడం వంటివి ఉన్నాయన్నారు. పేరూరు, సోమరవాండ్ల పల్లి ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయడంతో పాటు, రైతులకు నేటి దర ప్రకారం పరిహారం ఇవ్వాలని, గంగులకుంట చెరువుకు నీరు అందించడం, జాకీ పరిశ్రమ స్థానంలో ఇతర పరిశ్రమలు నెలకొల్పి స్థానికులకు ఉపాధి కల్పించాలని,అనంతపురం రూరల్ కాలనీలకు తాగునీరు, నడిమి వంక కాల్వ ప్రొటెక్షన్ వాల్ వంటి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తాం

**ఇక్కడే ఉండి మీతోనే ఉండి కళ్యాణదుర్గం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాం**

**కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని కుటుంబం**



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని కళ్యాణదుర్గం మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని కళ్యాణదుర్గం టిడిపి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు కుటుంబ సభ్యులు ప్రజలకు భరోసానిస్తూ ప్రచార కార్యక్రమంలో దూసుకు వెళుతున్నారు. గురువారం కళ్యాణదుర్గం పట్టణం కేంద్రంలోని టీచర్స్ కాలనీ, నాయి బ్రాహ్మణులు కాలని, పాత బస్టాండు పలు కాలనీలో అమలనేని సురేంద్రబాబు తనయుడు అమిలినేని యశ్వంత్ విస్తృతంగా పర్యటిస్తూ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు వాటి ఉపయోగం పట్ల ప్రజా సంక్షేమం ఎంతో ఉపయోగకరంగా ఉండి అభివృద్ధి బాటలో నడిపించే విధంగా చంద్రబాబు సారథ్యంలో ప్రజా పాలన సాగుతుందని ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమంలో ఇంటింటా ప్రచారం చేస్తూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమం సంపూర్తిగా ప్రజలకు న్యాయం జరుగుతుందని రాబోవు నలభై రోజుల్లో ఓటు అనే ఆయుధంతో తెలుగుదేశం పార్టీని గెలిపించి ప్రజా సంక్షేమానికి బాటలు వేయాలని ప్రజలకు వివరించారు. అదేవిధంగా కళ్యాణదుర్గం అభివృద్ధి దేంగా మా నాన్న సురేంద్రబాబు ఇక్కడకు వచ్చి మీ కుటుంబంలో ఒకరిగా ఉంటారని కళ్యాణదుర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తారని ఇందులో ఎటువంటి సందేహం లేదని మీకు భరోసా మా కుటుంబం తీసుకుంటుందని అమలు లేని సురేంద్రబాబును దుర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అమిలినేని యశ్వంత్ ప్రజలకు పిలుపునిచ్చారు. అంతే విధంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మహాశక్తి పథకాలు ద్వారా అనేక సంక్షేమ పథకాలు అందుతాయని చంద్రబాబు ప్రజా సంక్షేమం ప్రజాభివృద్ధికి పెద్దపీట వేస్తారని అందుకు ప్రతి ఒక్కరు టిడిపి నాదరించి గెలిపించాలని అదేవిధంగా సురేంద్రబాబుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమిలినేని యశ్వంత్ తో పాటు పార్టీసీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



# రాష్ట్ర భవిష్యత్తు కోసం తెదేపా కూటమిని గెలిపించండి

**ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వైకాపా ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారని, రాష్ట్ర భవిష్యత్తు కోసం తెదేపా, జనసేన, భాజపా కూటమిని రానున్న ఎన్నికల్లో గెలిపించాలని తెదేపా ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ ప్రజలను కోరారు. పట్టణంలోని పాతపేటలో గురువారం స్థానిక తెదేపా శ్రేణులు, కూటమి నాయకులతో కలిసి పయ్యావుల కేశవ్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిని సందర్శించి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. కూటమి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని, దీంతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు అందజేస్తామన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసే బాధ్యతను తీసుకుంటామన్నారు. ప్రతి మహిళకు నెలకు రూ.1500లు అందజేస్తామని, ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు పెట్టుబడి కింద ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు. యువతకు రూ.20లక్షల ఉపాధి అవకాశాలు, లేదంటే నెలకు రూ.3వేల నిరుద్యోగ భృతి అమలు చేస్తామని గుర్తు చేశారు. అంతకు మునుపు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పయ్యావుల కేశవ్ కు స్థానికులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 7న రఘు సైనిక్ స్కూల్లో ఏపీ ఓపెన్ ర్యాపిడ్ చెస్ టోర్నీ

**పోస్టర్లు ఆవిష్కరించిన రఘు సైనిక్ స్కూల్ డైరెక్టర్లు ఆర్గనైజర్లు**

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్**

రఘు సైనిక్ స్కూల్ వేదికగా ఏప్రిల్ ఏడవ తేదీన అనంతపూర్ చెస్ అసోసియేషన్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ వారి సంయుక్త సౌజన్యంతో ఏ వన్ చెస్ అకాడమీ వారు ఆర్గనైజర్ గా రఘు సైనిక్ స్కూల్ వారు స్పాన్సర్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ డైరెక్టర్ ఇంటూరి కిషోర్ నాయుడు తెలిపారు. విజేతలకు రూ 70000, రూ 40000 నగదు బహుమతులుగా 36 ట్రోఫీలను, పార్టిసిపేట్ చేసిన ప్రతి క్రీడాకారునికి ప్రోత్సాహక మెడల్ ఇస్తున్నట్లు స్పాన్సర్ రఘు సైనిక్ స్కూల్ డైరెక్టర్లు రాఘవేంద్ర గురు ప్రసాద్ లోకేష్ తెలిపారు. చదరంగం ఆడటం వల్ల మేధో వికాసం కలుగుతుంది అని , అలాగే క్రీడాకారుల సౌకర్యార్థం ఉచిత భోజన వసతిని ఏర్పాటు చేస్తున్నట్లు రఘు సైనిక్ స్కూల్ డైరెక్టర్లు తెలిపారు. ఈ పోటీలకు సంబంధించి న పోస్టర్స్ ను రఘు సైనిక్ స్కూల్ డైరెక్టర్లు ఆవిష్కరించారు. ఈ రాష్ట్ర స్థాయి చదరంగం పోటీల్లో పాల్గొనాలనుకునే క్రీడాకారులు రూ.700 ప్రవేశ రుసుమును 91 78938 78177 కు చెల్లించి www.apchess.org లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా టోర్నమెంట్ కోఆర్డినేటర్ గోవిందరాజులు తెలిపారు. కార్యక్రమంలో ఆల్ అనంతపూర్ చెస్ అసోసియేషన్ గౌరవ చైర్మన్ బాలరాజు, ఇంటర్నేషనల్ ఆర్బిటర్ అమ్మినేని ఉదయ్ కుమార్ నాయుడు, సీనియర్ చెస్ కోచ్ మెహరాజ్ , టోర్నమెంట్ డైరెక్టర్ ఇంటూరి కిషోర్ నాయుడు, టోర్నమెంట్ కోఆర్డినేటర్ గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్స్ ఆవిష్కరిస్తున్న రఘు సైనిక్ స్కూల్ డైరెక్టర్లు, ఆర్గనైజర్లు

# జగన్ పథకాల ద్వారా లబ్ది పొందింటే ఆయనకు ఓటెయ్యండి :- హర్షవర్ధన్ రెడ్డి

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధిలోని చందన గ్రామంలో గురువారం తాడిపత్రి ఎమ్మెల్యే పెద్ద రెడ్డి తనయుడు కేతి హర్షవర్ధన్ రెడ్డి గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ప్రజలు జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు లబ్ధి పొందింటే ఆయనకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు కోరారు. జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుంటే మరిన్ని అభివృద్ధి పథకాలు సంపాదించుకోవచ్చని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బాల రమేష్ బాబు, చందన శివారెడ్డి, తలారి నాగేష్, వెంకట్రాంరెడ్డి, బోగాతి బ్రహ్మానందరెడ్డి, డిపుల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## మరోసారి జగనన్నను గెలిపించండి : దుద్దుకుంట కిషన్ రెడ్డి



ఓబులదేవరచెరువు : మేజర్ న్యూస్ : వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక జరిగిన అభి వృద్ధిని చూసి 2024 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని, ముఖ్య మంత్రిగా జగనన్న గెలిపించాలని ఎమ్మెల్యే తనయుడు, దుద్దుకుంట కిషన్ రెడ్డి ప్రచారంలో భాగంగా ఓటర్లకు విన్న వించారు. గురువారం ఆయన అల్లాపల్లి పంచాయతీ లోని బోయపల్లి, కొక్కంటి పల్లి, బురుజు పల్లి, పగడాల వారి పల్లి, గ్రామాల్లో ఆయన పర్య టించి, తన తండ్రి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి అండగా ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. నాయకులు కార్యకర్తలతో కలిసి, ప్రతి గడపకు వెళ్లి ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిని వివరిస్తూ, ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మరో మారు అఖండ మెజా ర్టీతో గెలిపించి మరోసారి, ఈ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే విధంగా మీరందరూ, పాలు పంచుకోవాలని ఆయ న ఆయా గ్రామాల్లో ఓటర్లను అభ్యర్థించారు. అంతకు ముందు ఆయనకు నాయకులు, కార్యక ర్తలు ఘనంగా స్వాగ తం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బోరు జనార్దన్ రెడ్డి, అగ్రి బోర్డ్ చైర్మన్, లక్ష్మారెడ్డి, ఆనంద్ రెడ్డి, మధు, శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ రంగారెడ్డి, తో పాటు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ప్రార్థన మందిరాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు

### – జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రామసుబ్బారెడ్డి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చర్చిలు, దేవాలయాలు, మసీదులలో ఏ రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారం నిర్వహించకూడదని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రామసుబ్బారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రార్థన మందిరం ఎన్నికల ప్రచార వేదికగా వాడుకోవడం లేదా మతపరమైన భావాలను రెచ్చగొట్టడం, అవినీతి పద్ధతులకు పాల్పడితే సెక్షన్ 123 (3) సెక్షన్ 125 ఎన్నికల నేరం, పీపుల్ యాక్ట్ కింద చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని సంస్థాన ఆధిపతులు, ప్రభుత్వ ఖాజీలు పైన పేర్కొన్న సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. మత సంస్థల ఆధీనంలో ఉన్న ప్రార్థన స్థలాలు, ఆడిటోరియంలు, బహిరంగ మైదానాలు ఏ రాజకీయ పార్టీలకు లేదా అభ్యర్థులకు కేటాయించకుండా చూడాలని ఆదేశించారు. తప్పనిసరిగా ఎన్నికల కోడ్ నిబంధన నియమావళిని పాటించాలని, నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని ఆయన తెలియజేశారు.

## చంద్రబాబుకు రాయలసీమలో పర్యటించే అర్హతలేదు

### – వైఎస్సార్సీపీ ఐటీ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:**

చంద్రబాబుకు రాయలసీమలో పర్యటించే అర్హత లేదని వైఎస్ఆర్సిపి ఐటి జిల్లా అధ్యక్షుడు వై. రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.వైఎస్సార్సీపీ ఐటీ వింగ్ ఆధ్వర్యంలో గురువారం రాప్తాడు వద్ద నిర్వహించిన సమావేశంలో వైఎస్సార్సీపీ ఐటీ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ లో పర్యటించే అర్హత చంద్రబాబు కు లేదన్నారు.మొదట రాయలసీమ లో రాజధానికి అనుకూలమా కాదా తెలుగుదేశం పార్టీ విధానం ఏంటో తెలిపి ప్రజలను ఓట్లడగాలన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా శ్రీశైలం నుండి 90 వేల క్యూసెక్కుల నీళ్లు వచ్చేలా కొత్త ప్రాజెక్టు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవతానే పూర్తిచేసారన్నారు. కర్నూల్ కి శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం న్యాయ రాజధాని కేటాయించి రాయలసీమ కు న్యాయం చేశారు.విభజన చట్టం ప్రకారం అనంతపురం జిల్లాకు కేటాయించిన ఎయిమ్స్ ఆసుపత్రిని మంగళగిరి కి తరలించి రాయలసీమ కు తీరని ద్రోహం చేశారన్నారు. వచ్చిన సెంట్రల్ యూనివర్సిటీ ని కూడా తరలించాలని చూస్తే అప్పటి విద్యార్థి సంఘాలు ధర్నాలు చేస్తే అపారన్నారు.ఫ్యాక్షన్ ని తెలుగుదేశం ప్రభుత్వం లో పెరిగితే వైఎస్సార్ ప్రభుత్వం లో పూర్తిగా అణచివేసారన్నారు. ఇప్పుడు మళ్లీ ప్రజలను చంద్రబాబు పరిటాల ఫ్యామిలీ రెచ్చగొడుతూ ఫ్యాక్షన్ రాజకీయాలు మళ్ళీ తెచ్చేలా మాట్లాడుతున్నారు.రాజకీయ హత్యలు కక్షలని కుకటివేళ్ళతో జగన్మోహన్ రెడ్డి పెకిలించారు.శ్రీశైలం నుండి కుప్పం వరకు హంద్రీనీవా జలాలను తరలించి రాయలసీమ రైతులకు సహాయం చేసారు.ఎం ఎస్ ఎం ఈ ద్వారా అనేక పథకాలు చిన్నపరిశ్రమల కు ప్రోత్సాహకాలు ఇచ్చి ఉపాధి కల్పించారు.తెలుగుదేశం హయాంలో అడుగడుగునా అవినీతి ఫ్యాక్షన్ గోడవలతో రాయలసీమ లో రక్తపాతం పారించారు అధికారం ఉందని శాంతి భద్రతలను కాలరాసారు అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ఐటీ వింగ్ నాయకులు దేవేందర్ ,జ్ఞానేశ్వర్ రెడ్డి, కోటేశ్వరరావు, హరనాథ్ రెడ్డి, సుధాకర్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



# పరదాల ముఖ్యమంత్రిని సాగనంపండి

**– కియో కంపెనీ ద్వారా 50వేల ఉద్యోగాలు కల్పించాం**

**– కదిరి బహిరంగ సభలో తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు**



**కదిరి, మేజర్న్యూస్ :**

ఐదేళ్లపాటు పరదాల చాటున దాగిన ముఖ్యమంత్రి ఎన్నికల వస్తున్నాయని బస్సుయాత్ర పేరుతో మళ్లీ వస్తున్నారని, పరదాల సీఎంను ఇంటికి సాగనంపాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు విమర్శించారు. గురువారం ప్రజా గళం పేరుతో చంద్రబాబు నాయుడు కదిరి పట్టణంలో నిర్వహించారు. ఈ ప్రజాగళంకు నియోజకవర్గంలోని పెద్ద ఎత్తున తెదేపా శ్రేణులు పాల్గొన్నారు. కదిరి పట్టణం తెదేపా శ్రేణులతో నిండిపోయింది. కదిరి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో హెలీప్యాడ్ ద్వారా కదిరికి చంద్రబాబు చేరుకొన్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ కందికుంట వెంకటప్రసాద్, హిందూపురం ఎంపీ బి.కె. పార్థసారథిలు చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్విందులో చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం రోడ్ షో ద్వారా పట్టణ నడిబొడ్డున ఏర్పాటు చేసిన సభా వేదిక వద్దకు చంద్రబాబు చేరుకొన్నారు. ప్రజలనుద్దేశించి బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనలో అభివృద్ధి కుంటు పడిందని విమర్శించారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికే, ప్రజల భవిష్యత్తుకోసం ఎన్డీఏలో చేరామన్నారు. టిడిపి, జనసేన, బీజేపీ పార్టీలు కూటమిగా ఏర్పడి పోటీ చేయడం జరుగుతోందన్నారు. పరదాల సీఎంను సాగనంపడానికే కూటమి ఏర్పడిందన్నారు. గత ఎన్నికల సమయంలో జగన్మోహన్రెడ్డి బాబాయ్ వివేకానందరెడ్డిని హత్య చేసి, ఆపై లబ్ధిపొందినట్లు ఆరోపించారు. సీఎం చెల్లెలు వైఎస్ సునీతకు న్యాయం చేయలేని ఈ ముఖ్యమంత్రి అంటూ మండి పడ్డారు. వచ్చే ఎన్నికలలో వైసీపీకి ఓటు వేయవద్దని వైఎస్ సునీత పేర్కొందని తెలిపారు. వైఎస్ సునీతమ్మకు టిడిపి అండగా ఉంటుందని చంద్రబాబు పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీలను గుండెల్లో పెట్టుకొని కాపాడుకొంటామని తెలిపారు. వైసీపీ పాలనలో దాడులు మితిమీరాయని, వైసీపీ నాయకులు అరాచకాలకు నంద్యాల పట్టణానికి చెందిన సలాం కుటుంబం ఆత్మహత్య పాల్పడ్డారని, అందుకు కారణం ఈ వైసీపీనే అన్నారు. ముస్లిం మైనార్టీలను ఆదుకొన్నది తెదేపానే అన్నారు. ముస్లిం మైనార్టీలకు అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని, ఇమాంలు, మౌజన్లు వేతనాలు ఇచ్చామన్నారు. కదిరిలో మైనార్టీల కోసం ఉర్దూ స్కూల్ నిర్మిస్తామని, గతంలో తాము అమలు చేసిన సంక్షేమ పథకాలను మళ్లీ కొనసాగిస్తామని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కరువు జిల్లా అనంతలో కియా కంపెనీని తీసుకొచ్చి, 50వేల ఉద్యోగాలు కల్పించామన్నారు. వైసీపీ ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించక పోగా, అధికార పార్టీ నాయకుల వికృత శ్రేష్టలకు రాష్ట్రంలోని పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు వెళ్లాయని వాపోయారు. హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జాలలాను పారించిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ మానస పుత్రిక హంద్రీనీవాను పూర్తి చేసి నియోజకవర్గంలోని చోర్లోపల్లికి జలాశయంకు నీటిని తీసుకురావడం జరిగిందన్నారు. కదిరి నుంచి రాయచోటికి వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉందని, రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా చలనం లేదన్నారు. తెదేపా ప్రభుత్వం వచ్చాక రోడ్డు పనులను చేపడుతామని తెలిపారు. రాయలసీమ ప్రాంత బిడ్డనంటూ చెప్పుకొంటున్న ఈ ముఖ్యమంత్రి 102 ప్రాజెక్టులను రద్దు చేశాడని, రాయలసీమ బిడ్డ తాను ఈ ప్రాంతానికి ఎంతో మేలు చేసినట్లు తెలిపారు. కదిరికి ఏమైనా అభివృద్ధి చేయలేదని, సొంత బాబాయ్ను చంపేందుకు కదిరిలో గొడ్డలిని కొనుగోలు చేశారన్నారు. జగన్మోహన్రెడ్డి మాయ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, జగన్మోహన్రెడ్డి చేపట్టిన బస్సుయాత్రకు ప్రజలు రాకపోవడంతో వైసీపీకి ఖంగుతింటున్నట్లు విమర్శించారు. జాబ్ క్యాలెండర్ ప్రతియేటా ప్రకటిస్తామని జగన్మోహన్రెడ్డి నిరుద్యోగులకు హామీ ఇచ్చారని, ఎందుకు హామిని విస్మరించారో చెప్పాలన్నారు. ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ అయినా ఇచ్చారా? అని ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే మెగా డీఎస్సీని విడుదల చేస్తామని పేర్కొన్నారు. జగన్మోహన్రెడ్డిని రాష్ట్ర ప్రజలందరూ సిద్ధమైనట్లు చంద్రబాబు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పవన్కుమార్రెడ్డి, జనసేన ఇన్చార్జ్ భైరవప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, వంశీక్రిష్ణ, వేణుగోపాల్రెడ్డితోపాటు నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

**చంద్రబాబు సమక్షంలో తెదేపాలోకి చేరిక :**

వైసీపీకి చెందిన 5 మంది కౌన్సిలర్లు, వైసీపీ మాజీ పట్టణాధ్యక్షుడు, పలువురు ముఖ్య నాయకులు తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో తెదేపాలోకి చేరారు. రానున్న ఎన్నికలలో మూడు పార్టీల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులకు చంద్రబాబు సూచించారు.

## ప్రజా గరుడ సేవలో శ్రీవారు..

**కదిరి, మేజర్ న్యూస్ :** బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి మోహిని ఉత్స వంతో పట్టణంలో స్వామివారిని ఊరేగింపు నిర్వహించారు. పలువురు శ్రీవారి కాపులు స్వామివారికి ప్రత్యేక పూజలతో మొక్కుబడులు చెల్లించుకున్నారు. గురువారం రాత్రి శ్రీవారు ప్రజా గరుడ సేవలు భక్తులకు దర్శనమిచ్చారు. తిరుమల వీధులలో విద్యుత్ దీపక్ అంతుల మధ్య ప్రజా గరుడ సేవలు విహరిస్తున్న శ్రీవారిని భక్తులు దర్శించుకొని పునీతులయ్యారు. ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వ హించి యాగశాల లో నిత్య కైంకర్యాలు పూర్తి చేసిన అనంతరం మండపోత్సవానికి శ్రీవారిని ఆచార్య రుత్వికులు తీసు కొచ్చారు. అనంతరం శ్రీవారిని ప్రత్యేక అలంకరణలతో ప్రజా గరుడ వాహనంపై భక్తులకు కనివిందు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు ఏవి నరసింహచార్యులు ప్రజా గరుడోత్సవం లో మంత్రోచ్ఛారణల తో శ్రీవారి ఊరేగింపు నిర్వహించారు. ఉత్సవ కార్యక్ర మానికి పట్టణానికి చెందిన కార ణం లక్ష్మీపతిరావు వానవోలు ఉభయ దారులు గా వ్యవహరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భజనకారుల కారులు స్వామి వారి ఉత్సవం ముందు భజనలు చేస్తూ భక్తులను మైమరిపించారు. కార్యక్రమంలో ఆలయ సాయి కమిషనర్ వెండిదండి శ్రీనివాసరెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. శ్రీలత ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బందోబస్తులను చేపట్టారు.



## శ్రీవారి బ్రహ్మోత్సవాలలో నేడు గజవాహనం..

**కదిరి, మేజర్ న్యూస్ :**

శ్రీమతి ఖాద్రి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి స్వామివారు గజ వాహనంపై తిరువీధులలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఉదయం తిరుగుదుల్లో మంట పోత్స వం నిర్వహి స్తారు. రాత్రి స్వామివారికి అలంక రణ గావించి గజ వాహనంపై స్వామి వారిని తిరిగి ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ కార్యక్ర మానికి పబ్బిశెట్టి వెంకట చిన్నయ్య, విశా లాక్ష్మమ్మ, నరిసేపల్లి మురళీధర్, మీ ధర్మపత్ని వనజ కుమారి, పబ్బిశెట్టి వెంకటరామయ్య శెట్టి, లక్ష్మీ నరసప్ప శెట్టి, రంగ నాయ కులు, వారి సోదరులు ఊభయ దారులుగా వ్యవహ రిస్తారు. గజ వాహ నంపై శ్రీవారిని దర్శించుకోవడానికి కర్ణాటక భక్తులతో పాటు చుట్టుపక్కల భక్తుల సైతం పెద్ద తరలి వస్తారు.



# ఆంధ్రప్రదేశ్ వైతాళికుడు చంద్రన్న

**- ప్రజాగలం యాత్రకు పోటెత్తిన పచ్చసైన్యం..**
**- ఆంధ్రప్రదేశ్ దిక్సూచి మన చంద్రన్న...**



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** యుద్ధానికి మేము సైతం సైసింగనమల నియోజకవర్గం లో తెలుగుదేశం జెండా ఎగురుతుందని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు, భావితరాల భవిష్యత్తు కోసం శక్తి వంచన లేకుండా తెలుగుదేశం పార్టీ పోరాడుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు, జగన్మోహన్ రెడ్డి చేసిన అరాచకాలను ప్రజలందరూ చూస్తున్నారని 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. సింగనమల నియోజకవర్గం అభ్యర్థి శ్రావణ శ్రీ ని పెద్ద మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని తెలుగు తమ్ముళ్లకు దిశా నిర్దేశం చేశారు ఓటు వేసే ముందు ఓటరు మహాసేయలు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని 2019లో ఆలోచించకుండా ఓటు వేసి రాక్షసునికి పట్టం కట్టబెట్టారని అలాంటి పరిస్థితి ఇక రాకుండా మనమందరం జాగ్రత్తపడి మీ విలువైన ఓటునే సద్వినియోగం చేసుకొని రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు వేయాలని ఆయన తెలియజేశారు.

సింగనమల నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థి బండారు శ్రావణ శ్రీ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పాలనలో భూకబ్జాలు, లిక్కర్ మాఫియా అనేక అసాంఘిక కార్యకలాపాలు ఇష్టానుసారంగా బరితెగించి ఆంధ్ర రాష్ట్రాన్ని రావణ రాష్ట్రంల మార్చారని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. వినాశకాలే విపరీత బుద్ధి అనే సామెతకు జగన్మోహన్ రెడ్డి పాలన నిర్వచనమని బండారు శ్రావణ శ్రీ సభా ప్రాంగణంలో వెల్లడించారు. సింగనమల నియోజకవర్గం నాయకులైయితే రాష్ట్రంలోనే భూకబ్జాలకు శ్రీకారం చుట్టిన ఘనత సింగనమల నియోజకవర్గం అధికార పార్టీ నాయకులకే చెందుతుందని నమ్మిన సొంత పార్టీ కార్యకర్తలను నట్టేట ముంచిన ఘనత సింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి కుటుంబానికే దక్కుతుందని ఘాటుగానే స్పందించారు. సింగనమల నియోజకవర్గం అంటే ఎంతో మంచి నియోజకవర్గంగా పేరుగాంచిన సింగనమల బ్రష్టు పట్టించిన ఘనత అధికార పార్టీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకే దక్కుతుందని ఆమె తెలియజేశారు. భూ కబ్జాలను వదులుకొని మట్టి మాఫియా, ఇసుక మాఫియా, సెటిల్మెంట్లు చివరకు జగనన్న ఇళ్ల పట్టాలను సైతం వారికి నచ్చిన వాళ్ళకి వారి ఇంట్లో పని చేసే వాళ్లకి ఎక్కడో వేరే మండలాల్లో ఉన్న వాళ్లకి కేటాయించుకొని దుష్ట పాలనకు శ్రీకారం చుట్టి రాక్షసానందం పొందుతున్నారని బండారు శ్రావణి తెలియజేశారు, ఇలాంటి రాక్షస పాలనకు స్వస్తి పలికి "యువత మేలుకో " మన భవిష్యత్తు మన రాష్ట్ర భవిష్యత్తు చంద్రన్న తోనే సాధ్యమని ప్రతి ఒక్కరూ ఆలోచించి మీ విలువైన ఓటునే తెలుగుదేశానికి వేసే రాష్ట్ర భవితవ్యాన్ని కాపాడాల్సిన సమయం ఆసన్నమైందని యువతకు బండారు శ్రావణ శ్రీ దిశనిర్దేశం చేసారు. మరోసారి ముఖ్యమంత్రి మాటలు నమ్మి బుట్టలో పడకండి అని కల్లేపల్లి కబుర్లతో రాక్షసుడు బయలుదేరాడని రాక్షసుల కబందాస్త్రాల్లో చిక్కుకోకుండాఅందరు బాగాలోచనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాష్ట్ర భవిష్యత్తుకుప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచెయ్యాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## విజయవంతంగా ప్రజాగళం రోడ్ షో



**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ :-** సింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం లో ఈరోజు జరిగిన రోడ్ షోలో మన ప్రియతమ నేత జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, అనంతపురం పార్లమెంటు సభ్యులు కాల్వ శ్రీనివాస్ తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ తెలుగుదేశం నాయకులు ద్విసభ్య కమిటీ నాయకులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరస నాయుడు మరియు ఆరు మండలాల కన్వీనర్లు మాజీ కన్వీనర్లు మాజీ ఎంపీటీసీలు మాజీ జడ్పీజీలు సర్పంచులు మాజీ సర్పంచులు తెలుగు తెలుగుదేశం కార్యకర్తలు ప్రజలు మహిళలు వేల సంఖ్యలో పాల్గొని రోడ్ షో జయప్రదం చేయడం చేశారు.

## ఐదవ తరగతి ప్రవేశాల కోసం సర్టిఫికెట్లు తీసుకురావాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2024-25 ప్రవేశాల కోసం ఎంపికైన విద్యార్థులు కచ్చితంగా సంబంధిత సర్టిఫికెట్లు తీసుకురావాలని ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి ఏ మురళీకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ముఖ్యంగా విద్యార్థికి సీటు కేటాయింపు లేఖ, స్టడీ సర్టిఫికేట్, బదిలీ సర్టిఫికెట్, నాలుగో తరగతి మార్క్ సీట్, విద్యార్థి తల్లిదండ్రుల ఆధార్ కార్డులు రెండు సెట్ల జిరాక్స్, ఆదాయ సర్టిఫికెట్ ఒరిజినల్, రెండు సెట్లు జిరాక్స్, కుల ధ్రువీకరణ పత్రం ఒరిజినల్, రేషన్ కార్డు రెండు సెట్లు జిరాక్స్, విద్యార్థి ఫిజికల్ సర్టిఫికెట్, బ్లడ్ గ్రూప్ ఒరిజినల్ రెండు సెట్లు జిరాక్స్, కుటుంబ ఫోటోలు, విద్యార్థి పాస్ ఫోటోలు నాలుగు, విద్యార్థి తల్లి బ్యాంకు బుక్ రెండు సెట్లు జిరాక్స్, విద్యార్థి మెయిల్ ఐడి మొబైల్ నెంబరు, విద్యార్థి ఆరోగ్య కార్డు తప్పనిసరిగా తీసుకువెళ్లాలని డిసిఓ తెలిపారు.

## ఫీల్డ్ అసిస్టెంట్, వాలంటీర్ల రాజీనామాలు

**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో త్వరలో జరగనుండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్ట పడి పని చేయడానికి ఫీల్డ్ అసిస్టెంట్, వాలం టీర్ పోస్టులు అడ్డు వస్తున్నాయని గురు వారం స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్లువారు మీడియా సమావేశంలో తెలిపారు. మండల కేంద్రంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ2019 సంవత్సరంలో వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీకి కష్టపడి పని చేసినం దుకు ప్రతిఫలంగా తమకు పోస్టులు వచ్చాయన్నారు. మళ్లీ రెండోసారి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసు కోవడానికి తాము సిద్ధమయ్యామని, ఇతరుల ఒత్తిళ్లు తమపై ఉండకూడదని ఈ నిర్ణయం తీసుకు న్నట్లు వాలంటీర్లు ఆజాద్, నటరాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజులు పేర్కొన్నారు. 45 రోజులలో జరిగే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్ ను కావడానికి తాము సైనికులుగా పనిచేస్తా మన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న వాలం టీర్లు కూడా స్వచ్ఛం దంగా రాజీనామా చేసి జగనన్న సైనికులుగా పనిచేస్తే మనకి బంగా రు భవిష్యత్తు ఉంటుం దని పేర్కొన్నారు. మిగిలిన వారు మిగిలిన వాలంటీర్ల పదవులకు రాజీనామా చేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయానికి సైనికులుగా మారాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకాం క్షించారు.

## కొర్రపాడు గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన డిసిఓ

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** మండలం కొరపాడు గ్రామంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలను జిల్లా సమన్వయ అధికారి ఏ మురళీకృష్ణ గురువారం తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన ఐదవ తరగతి ప్రవేశాల ప్రక్రియను పరిశీ లించారు. మెరిట్ ప్రకారం నిబంధనలు అనుసరించి ఎలాంటి పొరపాట్లకు లేకుండా సీట్లు భర్తీ ప్రక్రియ చేపట్టాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం ఆయన తొమ్మిదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ నోట్ పుస్తకాలను పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలలో నాడు నేడు పనులు, భోజనం హాలు తదితర వాటిని పరిశీలించి సిబ్బందికి పలు సలహాలు సూచనలు ఇచ్చారు.

## వివాహ వేడుకలకు హాజరైన అమిలినేని



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని పలు వివాహ వేడుకలకు అమిలినేని కుటుంబం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కళ్యాణదుర్గం పట్టణంలో టిడిపి నాయకుల ఆహ్వానం మేరకు పట్టణంలోని శ్రీనివాస కళ్యాణమండపం కరణం భవన్లో జరిగిన పలు వివాహ వేడుకలకు కళ్యాణ దుర్గం టిడిపి అభ్యర్థి అమలినేని సురేంద్రబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వ దించారు. ఈ వివాహ వేడుకల కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆయా వర్గాలకు చెందిన పట్టణ ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## వివాహ వేడుకల్లో అమిలినేని యశ్వంత్



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని బ్రహ్మసముద్రం మండలం సంత కొండాపురం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కురుబ అక్కన్న కళ్యాణదుర్గం మండలం గరుడాపురం గ్రామానికి చెందిన బండి ఈరన్నల ఆహ్వానం మేరకు కోనాపురం గ్రామంలో జరిగే వివాహ వేడుకలకు కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు తనయుడు ఎమ్మెల్యే యశ్వంత్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వేడుకల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా.. గార్మెంట్ కార్మికురాలు మృతి

**-పలువురికి గాయాలు**



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** గుమ్మగట్ట మండలం గొల్లపల్లి గ్రామం కాసురాయి దొడ్డి రహదారినుండి గురువారం ఉదయం 9:35 ఈ ప్రమాదం జరిగింది. ప్యాసింజర్ ఆటో అదుపుతప్పి పడి గార్మెంట్ కార్మికురాలు మృతి చెందారు. ఆటోలో ఎడు మంది ప్యాసింజర్స్ ఐదు మంది ఆడపిల్లలు ఇద్దరు మగ పిల్లలు ప్రయాణిస్తున్నట్టు తెలుస్తుంది. గొల్లపల్లి గ్రామం నుండి74 ఉడేగోళం వద్ద ఎస్టల్ పార్క్ లో ఉన్న గార్మెంట్ పరిశ్రమకు పనికి వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బోల్తా పడిన ఆటోలో గార్మెంట్ కార్మికురాలు రక్షిత అనే అమ్మాయి అక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికీ రాజు, మైలారి, తీవ్ర గాయాలు తగలడం వల్ల రాయదుర్గం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాయదుర్గం ప్రభుత్వ అస్పత్రికి తరలించడం జరిగింది. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి వుంది. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఇండియన్ ఎటిఎం ప్రారంభం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** గురువారం కుల్లాయప్ప కాంప్లెక్స్ నందు ఇండియన్ ఎటిఎంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ నరసింహామూర్తి, సజ్జారెడ్డి, కుల్లాయప్ప, వైస్ ఎంపిపి నారాయణరెడ్డి పాల్గొని ఎటిఎం ను ప్రారంభించారు.

## ఎన్నికల సంసిద్ధతపై జెసి సమీక్ష..



**కూడేరు, మేజర్ న్యూస్ :** ఎన్నికల సంసిద్ధతపై కూడేరు మండల సెక్టార్ అధికారులు, రూట్ ఆఫీసర్లు, మండల స్థాయి అధికారులతో జెసి సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో సెక్టర్ ఆఫీసర్లకు రూట్ ఆఫీసర్లకు వారి వారి పోలింగ్ బూత్ లపై, రూట్ మ్యాప్ లపై ఉన్న అవగాహనను అడిగి తెలుసుకున్నారు. సమావేశం అనంతరం కూడేరు మండలంలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్టి చెక్పోస్ట్ ను తనిఖీ చేశారు. కార్యక్రమంలో కూడేరు ఉరవకొండ విడపనకల్ బెలుగుప్ప వజ్రకరూరు తహసిల్దార్లు ఎంపీడీవోలు, మండల సెక్టార్ అధికారులు రూట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ మృతి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్:** నగరంలోని మార్కెట్ యార్డులో రౌడీ షీటర్ బోయ రవికుమార్ (42) గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. గత ఏడాది జరిగిన హత్య కేసులో నిందితుడుగా ఉన్న అతను నాలుగు రోజుల క్రితం బెయిలు పై విడుదలయ్యాడు. విడుదల అయినప్పటి నుంచి పూటు గా మద్యం సేవించి నగరం లోని వివిధ ప్రాంతాల లో తిరుగుతూ ఉండే వాడు. బుధవారం రాత్రి కూడా అతిగా మద్యం సేవించి మార్కెట్ యార్డ్ లో అపస్మారక స్థితిలో పడిపోయాడు. దీంతో ఉదయం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో మృతుడు రౌడీ షీటర్ బోయ రవికుమార్ గా గుర్తించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహానికి హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు.



## చంద్ర బాబును కలిసిన అభ్యర్థి సునిల్

**మడకశిర మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాప్తాడులో నిర్వహించిన ప్రజా గళం భారీ బహిరంగసభ లో గురువారం మడకశిర నియోజక వర్గ ఉమ్మడి పార్టీల అభ్యర్థి డాక్టరు సునీల్ కుమార్ , మాజీ ఎమ్మెల్యే ఈరన్న లు మర్యాద పూర్వకంగా పాల్గొని కలిసారు. తొలుత వీరిరువు తమ అనుయుల తో కూడి హెలిప్యాడ్ నుండి సభా ప్రాంగణం వైపు వస్తున్న అధినేత చంద్రబాబుకు గౌర ప్రధంగా పుష్ప గుచ్ఛం అందించి స్వాగతించి ఆయన వెంట నడుచుకువెళ్లి సభాస్థలికి చేరుకున్నారు. వీరి వెంట అమరాపురం మాజీ జెడ్పీటీసీ, జిల్లా కార్యదర్శి నరసింహమూర్తి, పార్లమెంటు రైతు సంఘం కార్యదర్శి ఉగ్ర నరసింహ, మాజీ ఎంపీపీ అరుణ ఆదినా రాయణ తదితరులు పాల్గొన్నారు.



## వేరుశనగలో పంట కోత ప్రయోగం

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగెద్దుల వారి పల్లి, మేకలచెరువు గ్రామం లో రైతు లక్ష్మిరెడ్డి, సర్వే నంబర్ 565 ఒక ఎకరా విస్తీర్ణంలో జరిపిన వేరుశనగ పంట కొత ప్రయో గంలో ఎకరాకు సరాసరి దిగుబడి (5ఐ5 చదరపు అడు గుల లో 9.900 కేజీలు)12.2 క్వింటాళ్లు వచ్చినట్లు మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి తెలిపారు.అలాగే మర్రి కొమ్మదిన్నె ,వెలిచెలమల గ్రామాలలో కూడా సరాసరి దిగుబడి 14 క్వింటాళ్లు ఎకరాకు దిగుబడి వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్బికే సిబ్బంది హరి, సున్ను భాష ,రైతులు పాల్గొన్నారు.



## వడదెబ్బ పై ప్రజలకు అవగాహన

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్టపర్తి పరిధి లోని జగరాజుపల్లి గ్రామంలో గురువారం వడదెబ్బ పరిసరాల పరి శుభ్రత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సంద ర్భంగా వడదెబ్బ లక్షణా లు, వడదెబ్బ తగల కుండా తీసుకొనవలసిన జాగ్రతలు పై వైద్యాధికారులు అవగాహన కల్పించారు. వీలయినంత వరకు ప్రయాణాలు కానీ, పనులు కానీ ఉదయం 10 గంటలలోపు మధ్యాహ్నం 3 గంటల తరువాత ఉండేటట్లు చూచుకోవాలని, కాటన్ దుస్తులు దరించాలని, నీరు, ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని, పోషక ఆహారం తీసుకొని ఆరోగ్య వంతమైన జీవనం గడపాలని కోరారు. ఈ కార్యక్రమములో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, జిల్లా ఎపడమిక్ సూపర్ వైజర్ గోపి, ఎంఎల్ హెచ్పి ఆపర్ణ, ఆరోగ్య కార్యకర్తలు రాజశేఖర్,ప్రమీల ఆశా కార్యకర్త జ్యోతి పాల్గొన్నారు.



## కర్ణాటక సరిహద్దులో పోలీసుల తనిఖీలు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దగుట్లపల్లి కర్ణాటక ప్రాంతం సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టు్ను గురువారం ఎస్సై వంశీకృష్ణ తన సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహించారు. త్వరలో జరగబోవు ఎన్నికల దృష్ట్యా ము మ్మరంగా తనిఖీలు చేపడుతున్నట్లు ఆయ న తెలిపారు. అక్రమం గా మద్యం, ఇతరత్రా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐ కిషోర్ రెడ్డి, పోలీసులు ఉన్నారు.



## ఎన్నికల కమిషన్ ఆదేశాలు పాటించాలి: ఎంపీడీవో

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** రానున్న పార్లమెంటు, శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాలు, నిబంధనలను పాటిం చాలని, ఎన్నికల నిబం ధనకు వ్యతిరేకంగా ప్రవర్తించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటా మని ఎంపీడీవో జివిన్ ఎస్ రెడ్డి సిబ్బందికి తెలిపారు. గురువారం మండల పరిధిలోని దొరిగల్లు, మల్లేపల్లి, తప్పేటవారిపల్లి, ఒడ్డి కింద తండా సచివాల యాలను, సానేవార్ పల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆయ న తనిఖీ చేశారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలు నిబంధనల మేరకు ప్రభుత్వ కార్యాలయా లలో గతంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకా ల వివరాలు, ఫ్లెక్సీలు, ప్రచార సామాగ్రిని తొలగించాలని, అలాగే రాజకీయ నాయకులు విగ్రహాలు తాత్కా లికంగా కనిపించ కుండా ముసుగులు వేయాలన్నారు. అనుమతి లేని ప్రచార సామాగ్రిని తొలగిం చాలని సిబ్బందికి సూచించారు. ఇటు వంటి ప్రచార కార్యక్రమం చేపట్టా లన్న ఎన్నికల అధికా రుల అనుమతి పొందాలని అనుమతి లేని వాటిని తొలగిం చడం జరుగుతుం దన్నారు. సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చర్యలు తీసుకుంటా మన్నారు. ఎన్నికల నియమ నిబంధనలు,



ఎన్నికల ప్రక్రియ గురిం చి ప్రజలకు సిబ్బందికి అవగాహన కల్పిస్తు న్నామన్నారు. వేసవి లో త్రాగునీటి సమస్త తలెత్తకుండా ముంద స్తు జాగ్రత్తలు చేపట్టా లని సిబ్బందికి సూచిం చారు. మార్చి నెలకు సంబంధించిన పింఛన్లను మూడో తేదీ నుండి పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు, ఎవరైనా ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తిం చిన తమ దృష్టికి తేవాలని ఆయన సిబ్బందికి తెలిపారు.

## 30లోగా ఎన్నికల పాసులకు పాత్రికేయులు దరఖాస్తు చేసుకోవచ్చు

**- డి పి ఆర్ ఓ వేలాయుధం**

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికలు 2024 కు పోలింగ్ ప్రక్రియ కౌంటింగ్ కవరేజ్ కొరకు పాత్రికేయులు ఈనెల 30 తేదీ లోపల దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా పౌర సంబంధాల అధికారి వేలాయుధం తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ప్రింట్ మీడియా నుండి ఒక రిపోర్టర్, ఒక ఫోటోగ్రాఫర్, ఎలక్ట్రానిక్ మీడియా నుంచి ఒక కెమెరామెన్, ఒక రిపోర్టర్ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అలాగే పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ప్రింట్ మీడియా నుండి ఒక రిపోర్టర్, ఫోటోగ్రాఫర్, ఒకరు ఎలక్ట్రానిక్ మీడియా నుండి వీడియో కెమెరామెన్ ఒకరు, రిపోర్టర్ ఒకరు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అక్రిడేషన్ కలిగిన ఆయా సంస్థల అథారిటీ లెటర్లను తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. పార్లమెంట్ నియోజకవర్గానికి అథారిటీ లెటర్ పొందిన వారికి పార్లమెంట్ సెగ్మెంట్ లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలింగ్ కవరేజ్ కి అనుమతి ఇవ్వబడుతుందన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాలు హిందూపురం పార్లమెంట్ సెగ్మెంట్ కు సంబంధించి పెనుకొండ, మడకశిర, హిందూపురం నియోజకవర్గాలలో హిందూపురం పట్టణంలో కౌంటింగ్ హిందూపురం పార్లమెంట్ సెగ్మెంట్ కు సంబంధించి పుట్టపర్తి, ధర్మవరం, కదిరి నియోజకవర్గం కు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలు గోరంట్లలో నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలింగ్ మరియు కౌంటింగ్ కొరకు విడివిడిగా అథారిటీ లెటర్లు ఇవ్వబడుతుందన్నారు. పోలింగ్, కౌంటింగ్ కు సంబంధించి ప్రక్రియలో పాల్గొనేవారు అథారిటీ లెటర్లు నాలుగు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు పుట్టపర్తి లో మార్చి 30 వ తేదీ లోపల పౌర సంబంధాల శాఖ అధికారికి సమర్పించాల్సి ఉంటుందన్నారు. టి పి ఆర్ ఓ కార్యాలయంలో రామన్న ఫోన్ నెంబర్ 7674054240 కు అలాగే ఏపీ ఆర్ ఓ ఫక్రుద్దీన్ ఫోన్ నెంబర్ 93937017555 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చున్నారు.

## ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబుతో దండు శ్రీనివాసులు

**శింగనమల మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ప్రజా గళం బహిరంగ సభలో ప్రచారథంలో నారా చంద్రబాబునాయుడు ని కలిసిన తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు అనంతరం దండు శ్రీనివాసులు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణి నీ అత్యధిక మెజారిటీతో గెలిపించి చంద్రబాబు నాయుడు కు గిఫ్టుగా ఇచ్చి చంద్రబాబు నాయుడు సీఎం చేసి అసెంబ్లీకి పంపించాలని అన్నారు ఎన్నికలకు తక్కువ సమయమే ఉన్నదని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు కష్టపడి పనిచేసే ఎన్నికలలో మంచి ఫలితాలను సాధించి పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో



తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో తలారి మృతి: ఎమ్మెల్యే తనయుడు నివాళులు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండలం లోని డబురువారి పల్లి గ్రామానికి చెందిన తలారి నారాయణప్ప (58) అనారోగ్యం కార ణంగా మృతి చెందారు. విషయం తెలుసు కొన్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తనయుడు దుద్దు కుంట కిషన్ రెడ్డి వారి ఇంటి దగ్గరకి వెళ్ళి వారి కుటుంబ పరామర్శించి, మృతుడి భౌతికకా యంపై పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజు, జడ్పిటిసి దామోదర రెడ్డి, జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు వెంకట రంగా రెడ్డి, అగ్రీబోర్డ్ చైర్మెన్ లక్ష్మి రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ ఆనంద్ రెడ్డి, బూత్ కమిటీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి,అశోక్ రెడ్డి, జయచంద్ర రెడ్డి,ఓడిసి పట్టణ కన్వీనర్ క్రిష్ణా రెడ్డి, యూత్ అధ్యక్షుడు హరి,



వెంకట రమణ లు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ హయాంలోనే మైనార్టీలకు పెద్ద పీట..

## - కదిరిలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న టిడిపి అధినేత చంద్రబాబు



**కదిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైయస్సార్సీపి ప్రభుత్వాన్ని పంపడానికే ఏన్డిఎ లో టీడీపీ, జనాసేన పార్టీలు చేరాయని, ఎన్డీఏలో కలిసినప్ప టికీ మైనార్టీల హక్కు లకు ఎక్కడ భంగం కలిగించే ప్రసక్తే లేదని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజా గళంలో భాగంగా గురువారం కదిరి పట్టణంలోని ఎస్ టి ఎస్ ఎన్ డిగ్రీ ప్రభుత్వ కళాశాల మైదానం కి సాయంత్రం 5 40 హెలి పాడ్ కు చేరుకున్నారు. అనంతరం పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వ ర్యంలో ముస్లిం మైనా రిటీలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకి చంద్ర బాబు హాజరయ్యారు. మత పెద్దలు మైనార్టీ లతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నుండి పట్టణంలోని వేమారెడ్డి సర్కిల్ అంబేద్కర్ కూడలి మీదుగా రోడ్ షో ను జ్యోతిరావు పూలే సర్కిల్ వరకు టిడిపి అధ్యక్షు డు కొనసాగించారు. చంద్రబాబు మాట్లాడు తూ వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేనన్నారు . రాష్ట్ర అభివృద్ధి కోసమే టిడిపి జనసేన బిజెపి కూటమి ఏర్పడిందని, రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల హక్కులకు ఎక్కడ బంగం వాటిల్ల కుండా చూసే బాధ్యత తాను తీసుకుంటా నన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో హౌజ్ యాత్ర, మైనార్టీల కొరకు ఉర్దూ యూని వర్సిటీలు నిర్మించా మని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రంలో మసీ దుల్లో పనిచేసే ఇమా మ్ , మౌజన లకు పారితోషకం , రంజాన్ పండుగ రోజుల్లో రంజాన్ తోఫా అందజే శామన్నారు. వైసీపీ పాలనలో నంద్యాలకు చెందిన అబ్దుల్ సలాం కుటుంబం రైలు కిందపడి బలవన్మర నానికి పాల్పడింద న్నారు . రంజాన్ మాసంలో పవిత్ర ఉపవాస దీక్షలో ఉన్నటువంటి ముస్లిం మైనార్టీలకు కృతజ్ఞత లు తెలుపుతు న్నానన్నారు.తాను ఏ వర్గానికో ఒక ప్రాంతా నికి ఒక వర్గానికి పాటుపడలేదని అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తా నన్నారు. రాష్ట్రంలో మద్యం నాసిరకం , గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు రాష్ట్రాన్ని కేంద్రం బిందువుగా మార్చేశా రని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశా రు. టిడిపి జనసెన, బిజెపి కూటమి అధికా రంలోకి రాగానే రాయలసీమలో ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యా మలం చేస్తామని భరోసా ఇచ్చారు. హంద్రీనీవా సుజలా స్రవంతి ద్వారా జిల్లా లో నీటిని తీసుకొచ్చి జిల్లా రైతుల ను ఆదుకున్నామన్నారు. తద్వారా ఈ ప్రాంతంలో కరువును పారద్రోలి ఉద్యాన పంటల సాగుకు తోడ్పాటు అందించామ న్నారు. అలాగే కరువు జిల్లా అనంతలో కియా పరిశ్రమ తీసుకువచ్చి వేలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత టిడిపి ప్రభు త్వందే అని స్పష్టం చేశారు. అదే విధంగా మరో ఐదు సంవత్స రాలు పాటు టిడిపి రాష్ట్రంలో అధికారంలో కొనసాగింటే తెలంగాణ రాష్ట్రం మాదిరిగా రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేం దుకు కృషి చేస్తాన న్నారు. కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ తో పాటు, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముస్లిం మైనార్టీలు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



## శ్రీవారి సేవలో ఎమ్మెల్యే దంపతులు

కదిరి, మేజర్ న్యూస్ :
శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్స వాలలో భాగంగా నిర్వహించిన మోహిని ఉత్సవంలో కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్ధారెడ్డి సతీమణి డాక్టర్ ఉషారాణి సకుటుంబ సమేతంగా శ్రీవారి సేవలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు శ్రీవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించి, శ్రీవారి కరుణా కటాక్షాన్ని పొందారు. ఎమ్మెల్యేతో పాటు స్థానిక ప్రజాప్రతి నిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు శ్రీవారి సేవలో పాల్గొని, శ్రీవారి ఆశీర్వచనలు పొందారు.

# సంక్షేమాన్ని చేరువచేశాం

## - అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ముస్లిం మైనార్టీ వర్గాల కోసం సంక్షేమాన్ని చేరువ చేసిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీదని నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైఫుల్లా బేగ్, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ రీజ్వాన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్, మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియాజ్ తెలిపారు. నగరంలోని ఎర్రనేల కొట్టాలలో ఉన్న మదీనా మసీదులో మైనార్టీ వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. మైనార్టీలకు అన్ని విధాలుగా ఆదుకున్న ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని తెలియజేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మైనార్టీ వర్గాలకు నాలుగు శాతం రిజర్వేషన్లు అందించగా నేడు నిత్య ఉద్యోగాలలో ముస్లిం మైనార్టీలు అన్ని విధాలుగా ఉన్నత స్థానానికి చేరుకున్నారని తెలియజేశారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజకీయ అవకాశాన్ని ముస్లిం మైనార్టీలకు పెద్ద ఎత్తున కల్పించారని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేగా అనంత వెంకటరామిరెడ్డికి అవకాశం కల్పించాలని కోరారు. మైనార్టీ వర్గాలు రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు లాలు, ఇసాక్, రహంతుల్లా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొర్రపాడు హుస్సేన్ పీరా, హబీబుల్లా, తనీషా, షేక్ ఖాజా, వేముల నదీం, దాదా కలందర్, దాదు, ఏ 1 రఫీ, మదార్ వలి, కే యం భాష, గఫార్, శేక్షావలి, అబ్దుల్లా, జావీద్, కిషోర్, బుడెన్ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి విద్యపై అవగాహన అవసరం

### - ఈవోఆర్డి మనోహర్ బాబు

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : యన్, పి కుంట మండలకేంద్రం లోని కే, జీబీవి పాఠశాలలో ప్రిన్సిపాల్ రిహానా మరియు ఒకేషనల్ ట్రై నర్ యస్ అలియాజ్ అద్వర్యంలో లీర్నెట్ స్కిల్ ఫర్ లైఫ్ వారి సహకారంతో విద్యా ర్థులను స్థానిక సచివా లయం పరిశీలన కై వృత్తి విద్య శిక్ష కులు తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కంప్యూటర్ పై అవగ హన కల్పించి జీవితం లో విద్యార్థులు రానించాలంటే కచ్చితంగా క%శీ%ప్యూటర్ పై అవగాహన కల్గి ఉండాలన్నారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులకు విద్యతో పాటు వృత్తి విద్యాపై అవసరం ఉంద న్నారు. విద్యార్థు లకు పాఠ్య పుస్తకాలు తో పాటు ప్రత్యక్ష అనుభ వాల ద్వారా బోధనం చేయడం ద్వారా మెరుగైన ఫలితాలను ఇస్తుందని వృత్తి విద్య శిక్షకులు తెలియజే శారు. 9వ తరగతి, వారికి ఈ విషయ%శీ% పై అవగాహణ కార్య క్రమం చేపటమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ, విద్యార్థులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే అనంత, నగర మేయర్ వసీం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని మొదటి రోడ్డు లో ఉన్న మస్జిద్ ఏ మోహియొద్దిన్ అశ్రఫియ లో గురువారం సాయంత్రం నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మసీదు ముతవల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో వారు పాల్గొని ముస్లింలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా వారితో కలిసి ఇఫ్తార్ విందును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం అత్యంత పవిత్రమైనదని తెలిపారు. రంజాన్ మాసంలో చేసే ప్రతి పుణ్యకార్యం దాని ప్రతిఫలం పెద్ద సంఖ్యలో ఉంటుందని తెలిపారు. అనంతపురం నగరంలో కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల వారు ఇఫ్తార్ విందులు నిర్వహిస్తున్నారని తెలిపారు. రంజాన్ మాసం ప్రత్యేకమైనదని ఈ మాసంలో దానధర్మాలకు ముస్లింలు అధిక ప్రాధాన్యత ఇస్తారని అన్నారు. రంజాన్ మాసం ప్రతి ఒక్కరూ అత్యంత పెద్ద సంఖ్యలో ప్రార్థనలను చేయాలని నగరం జిల్లా రాష్ట్రం కోసం ప్రత్యేక దువా ను ఆచరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయనకు ముస్లింలు పెద్ద ఎత్తున ఆలింగణం చేసుకొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షుడు సైఫుల్ల బేగ్, కార్పొరేటర్ రహంతుల్లా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొట్టపాడు హుస్సేన్ పీరా,నాయకులు నియాజ్, వేముల నజమ్ ,జావేద్, బుడెన్, అనిల్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# చీనీ పంటను వేలంపాట ద్వారా అమ్మకాలు జరపాలి..

## – ఎపి రైతుసంఘం జిల్లా కమిటి డిమాండ్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:**
అనంతపురం మార్కెట్ యార్డులో చీని పంటను వేలంపాట ద్వారా అమ్మకాలు జరపాలని, సూట్ విధానం రద్దు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.ఎపి రైతుసంఘ జిల్లా కమిటి సమావేశం రైతుసంఘం జిల్లా కార్యాలయంలో గురువారం రైతుసంఘం జిల్లా అధ్యక్షులు తరిమెల నాగరాజు అధ్యక్షతన జరిగింది.ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడూతూ జిల్లాలో సుమారు 42, 490 ఎకారాల్లో 10,62 ,260 టన్నులు చీని పంటను రైతులు పండిస్తున్నారు. ప్రభుత్వ విధానాలవల్ల, పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరల తో ఎరువులు, పురుగు మందులు, చీడపురుగులు ప్రకృతి వైపరీత్యాలను తట్టు కొని అనేక ఇబ్బందులని భరిస్తూ చీనీ పంటను పండిస్తున్నారు. పాలకులు రైతుల పంటకు గిట్టుబాటు ధరలు కల్పించ క పోవడం వల్ల దళారుల చేతుల్లో నలిగిపోతున్నాయి. పంటను మార్కెట్ కు తెచ్చిన రైతుకు సరియైన ధర రావడం లేదన్నారు. స్థితిలో రైతులకు దిక్కుతోచడం లేదు. మార్కెట్ లో మొదటి రకం టన్ను కు 25 వేలు అమ్ముతుందని,. అది కూడా గాలి వాటంగా ఉందన్నారు. రైతులకు ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఈ నాం విధానంలో రైతుల కంటే కొనుగోలు దారులకు ఎక్కువ ప్రయో జనం కలుగుతుందన్నదన్నారు. వ్యాపారస్తులు సిండికేట్ అయ్యి రైతుకు ద్రోహం చేస్తున్నారు. మార్కెట్ కు చీనీ పంటను తెచ్చినప్పటి నుండి దిన దిన గండం నూరేళ్ళు ఆయుస్సు అన్నట్లు వ్యాపారస్తుల దయపై రైతు రాత ఉంటున్నది కావున రైతులు నష్టపోకుండ చీని



కాయలు మార్కెట్ లో ఈనామ్ రద్దు చేసి వేలం పాట ద్వార అమ్మకాలు జరిపి సూట్ తీసుకునే విధానం రద్దు చేసి సూట్ కు చీని కాయలు కొనే వారిపై కేసులు నమోదు చేసి ప్రస్తుతం తీసుకుంటున్న కమీషన్ 10 శాతం నుండి 4 శాతంకు తగ్గించాలన్నారు.పండ్లతోటల రైతుసంఘం జిల్లా కార్యదర్శి వి శివారెడ్డి మాట్లాడుతూకడప జిల్లా పులివెందుల మార్కెట్ యార్డ్ లో చీనీ పంటను రైతుల సమక్షంలో వేలం పాట ద్వారా ధరను నిర్ణయించి వేలం అయిన వెంటనే రైతుకు నగదు చెల్లింపులు జరుగుతున్నాయి.

**కమిషన్ కూడా 8% కు మించి తీసుకోవడం లేదు..**

తమరి మార్కెట్ యార్డ్ నందు వచ్చినచీని పంటను పులివెందల మార్కెట్ కమిటీ మాదిరి వేలం పాటల నిర్వహించి రైతుకు న్యాయం చేయాలని లేని ఎడల పెద్ద ఎత్తున దశల వారిగా ఆందోళనలు చేస్తామని కేంద్ర రాష్ట ప్రభుత్వాలను డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు విరుపాక్షి రాజారామి రెడ్డి పోతలయ్య రెడ్డిపల్లి శ్రీనివాసులు రాముడు రమేష్ బి చంద్రశేఖర్ రెడ్డి గాండ్ల శివారెడ్డి మల్లికార్జున వెంకటకొండ పాల్గొన్నారు.

# జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా అంకితభావంతో పని చేద్దాం

**– హింస, అల్లర్లు... అక్రమాలు లేని ఎన్నికలే మన లక్ష్యం**
**– జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్**
**– జిల్లాలోని డీఎస్పీలు, సిఐలతో నేర సమీక్షా సమావేశం**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**
జిల్లాలో జరిగిన నేరాలు... గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులు, ఆస్తి సంబంధిత నేరాలను సర్కిల్ వారీగా అధికారులతో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా పరిస్థితులు కల్పిద్దాం అని తెలిపారు. ఎన్నికలలో నిష్పక్షపాతంగా, పారదర్శకం గా పని చేయాలని ఎస్పీ పిలుపు నిచ్చారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి అని తెలిపారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. తరుచూ సందర్శించి ఎప్పటికప్పుడు సమాచారం సేకరిం చాలి అని అన్నారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాల న్నారు. కేంద్ర సాయుధ బలగాలచే సమస్యాత్మక గ్రామాలు, కాలనీల్లో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. గ్రామాలకు వచ్చి పోయే అనుమానిత/కొత్త వ్యక్తుల సమాచారం సేకరించాలి. పాత నేర చరితులు, ట్రబుల్ మాంగర్స్ పై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఎన్నికలలో అక్రమాలకు తావులేకుండా ప్రధాన దృష్టి సారించాలి. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఉపయోగించే కర్నాటక లిక్కర్, నాటు సారా, నగదు, చీరలు అక్రమ రవాణా జరుగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. అంతరాష్ట్ర/ జిల్లా సరిహద్దు చెక్ పోస్టులు, టోల్ ప్లాజాల వద్ద క్షుణ్ణంగా తనిఖీలు చేస్తూ ఏవీ అక్రమంగా తరలించకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేయాలన్నారు. తీవ్ర నేరాలలో షీట్స్ ఉన్న వారిపై నిరంతర నిఘా ఉంచాలి. కన్విక్షన్ ఆధారిత పోలీసింగ్ కు ప్రాధాన్యతనిచ్చి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలన్నారు. పెండింగు కేసుల సత్వర పరిష్కారానికి



ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. రహదారి ప్రమాదాలు నియంత్రించాలి. రోడ్డు ప్రమాదాల నివారణకు రహదా రులపై ఎన్ఫోర్స్మెంట్ విధులను పెంచాలని సూచనలు చేశారు. దర్యాప్తు పూర్తి అయిన కేసుల్లో ఛార్జ్ షీట్లు ఎటువంటి ఆలస్యం లేకుండా ఫైల్ చేసి, కోర్టు నందు విచారణ ప్రారంభం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, ఫోక్సో , రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 కేసులు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, డిపిఓ కు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఈసమావేశంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి(పరిపాలన), జి.రామకృష్ణ (సెబ్ ), లక్ష్మినారాయణరెడ్డి ( ఏ.ఆర్ ) డీఎస్పీలు ఎం.ఆంథోనప్ప, జి.వీరరాఘవరెడ్డి, బి.శ్రీనివాసులు, శివభాస్కర్ రెడ్డి, సీఎం గంగయ్య, బి.వి.శివారెడ్డి, ట్రైనీ డీఎస్పీ హేమంత్ కుమార్ మరియు జిల్లాలోని సి.ఐ లు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రి ఆవరణంలో విఆర్ఓ ద్విచక్ర వాహనం చోరీ.!

మడకశిర మేజర్ న్యూస్ : తోటి మిత్రుడు అనారోగ్యంతో భాదపడుతుండగా వైద్యం కోసం బుధవారం రాత్రి ద్విచక్ర వానంలో పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చిన వీఆర్వో శషాంక్ ద్విచక్ర వాహనం చోరీకి గురైంది. ఘటనకు సంబం ధించి బాదితుడు విఆర్వో వివరా లు ఇలా ఉన్నాయి. బుధవా రం రాత్రి వీఆర్వో శషాంక్ తన మిత్రుడికి ఆరోగ్యం బాగాలేకపోవ డంతో మడక శిర పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకానెందుకు వచ్చామని తెలిపారు. ప్రభుత్వాసు పత్రి ఆవరణంలో మిత్రుడి ఆరోగ్యం కాస్త కుదుట పడ్డాక ఆస్పత్రి ఆవరణంలోకి రాగానే పది నిమిషాలు తర్వాత వచ్చి చూడగా ద్విచక్రవాహనం కనిపడకపోవడంతో ఆస్పత్రి పరిసరాల చుట్టూ వెతికిన వాహన ఆచూకీ కనపడక పోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు. అయితే ఆస్పత్రి ఆవరణంలో అమర్చిన సిసి ఫుటేజ్ దృశ్యాలను పరిశీలించగా ఇద్దరు గుర్తుతెలియని యువకులు అ ద్విచక్ర వాహనాన్ని దొంగలిం చుకుని పోయినట్లు దృశ్యాలు గుర్తించానని బాధి తుడు తెలిపారు. వాహనం చోరీ విషయం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఆర్ ఎం ఓ దృష్టికి తీసుకు వెళ్ళగా తోటి ప్రభుత్వ ఉద్యోగి అన్న విషయం మరిచి పొంతన లేని సమాధానం ఇవ్వడం ఎంతవరకు బావ్యం అని బాదితుడు ఆరోపించారు. ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ దివాకర్ కు వివరణ కోరగా :- ప్రభుత్వ ఆసుపత్రిలో ద్విచక్ర వాహనం వదిలేటప్పుడు ద్విచక్ర వాహనదారుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి కదా ఆస్పత్రి సిబ్బందికి, మా సెక్యూరిటీ కి ఏం సంబంధం ఉన్నది సమాధానం దాటు వేయడం గమనార్హం.మరోపక్క మా ఆస్పత్రికి ఒక్కరే సెక్యూరిటీ ఉన్నారంటూ డొంక తిరుగుడు సమాధానం చెప్పడం విచారకరం.

## సాఫ్ట్‌బాల్ జాతీయస్థాయి పోటీలకు

# ఆంధ్రప్రదేశ్ జట్టు..

**– విజయంతో తిరిగి రావడమే ఆర్డిటికీ మనమిచ్చే బహుమానం..**
**– సాఫ్ట్ బాల్ సీఈవో వెంకటేశులు**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఏప్రిల్ 1వ తేదీ వరకు మహారాష్ట్ర ఔరంగాబాద్ లో జరిగే జాతీయస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనే బాలబాలికల ఆంధ్ర ప్రదేశ్ జట్లు ఆర్డిటి అనంత క్రీడా గ్రామంలో శిక్షణ పూర్తి చేసుకున్నాయి. క్రీడాకారులకు క్రీడా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఇటుకులపల్లి సిఐ నరేంద్ర రెడ్డి, ఆర్డిటి గ్రాస్ రూట్ కోఆర్డినేటర్ వంశీకృష్ణ, ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్బాల్ అసోసియేషన్ సీఈవో వెంకటేశులు, రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర, పి డి లు గోపాల్ రెడ్డి, రమేష్, లతా దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ... సాఫ్ట్బాల్ అభివృద్ధికి ఆర్డిటి చేస్తున్న కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. గెలవాలన్న పట్టుదల తపన మీలో ఉంటే విజయం మీ సొంతం అవుతుందన్నారు. విజయంతో తిరిగి రావడమే ఆర్డిటికీ మనమిచ్చే బహుమానం అని సీఈఓ వెంకటేశులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బాలుర జట్టు కోచ్ మహేష్, బాలికలజట్టు కోచ్ సింహాద్రి, లక్ష్మీ బద్రి లక్ష్మీనారాయణ వరుణ్ పాల్గొన్నారు.

## మూల్యాంకనం విధుల నుంచి

# మినహాయింపునివ్వాలి: ఎస్‌టియు

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నందు ఎస్ టి యు ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సంద ర్భంగా ఎస్టియు జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ క్రానిక్, డయాలసిస్ తో పాటు దీర్ఘకా లిక వ్యాధులతో బాధపడుతున్న ఉపా ధ్యాయులను, ఉద యం నుండి సాయం కాలం వరకు కూర్చో వడానికి వీలు కానీ వెన్ను నొప్పితో బాధప డుతున్న ఉపాధ్యా యులను, చంటి బిడ్డల తల్లులను, ఓపెన్ హార్ట్ సర్జరీ, గుండె వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులను, న్యూరో సర్జరీ తో బాధపడు తున్న ఉపాధ్యాయు లను,పదవీ విరమ ణకు దగ్గర్లో ఉన్న ఉపాధ్యాయులను, జిల్లా కేంద్రానికి దూరంగా పనిచేస్తూ అక్కడే నివాసం ఉంటున్న మహిళా ఉపాధ్యాయు నీయులను, ప్రమోషన్ పొంది మూడు సంవత్సరాలు పూర్తికాని స్కూల్ అసిస్టెం ట్లకు స్పాట్ వాల్యూషన్ విధులు నుండి మినహాయింపు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా గౌరవా ధ్యక్షులు రామాంజులు మాట్లాడుతూ మూ ల్యాంకన కేంద్రాలలో కనీస వసతులైన బల్లలు, కూర్చీలు, ఎండ తీవ్రతను దృష్ట్యా కూలర్స్, ఫ్యాన్స్, కూల్ వాటర్స్ ,మహి ళలకు, పురుషులకు వేరు వేరు వాష్ రూమ్స్ లు తదితర కనీస సౌకర్యాలు కల్పిం చాలని,ప్రస్తుతం రంజాన్ మాసం లో ముస్లిం ఉపా ధ్యాయి లకు, పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్ సమయం లో వారికి అవసరమైన సౌక ర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.జిల్లా కౌన్సిలర్ రమణ నాయక్ మాట్లాడుతూ గత సంవత్సరం పదవ తరగతి మూ ల్యాంకన విధులలో పనిచేసిన కొంత మంది ఉపాధ్యా యులకు ఇంతవరకు రెమ్యూనిరేషన్ అమౌంట్ లక్షలలో రావావలసి ఉందని దీనిపై తగిన చర్యలు తీసుకొని వెంటనే వారి మూల్యాంకన అమౌంట్ ను వారి వ్యక్తిగత ఖాతాలో జమ అయ్యేలా తగు చర్యలు తీసుకోవాల ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సందీప్ కుమార్, షరీఫ్, షఫీ, రమణయ్య, రహీమ్, ముషీర్ అహ్మద్, వహీ దా, జయశ్రీ పాల్గొన్నారు.





## టిడిపిలో కురుబలకు పెద్దపీట..

### – కర్నూలు టిడిపి పార్లమెంట్ అభ్యర్థి పంచలింగాల నాగరాజును కలిసిన ఎండి నాగభూషణం

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్**

తెలుగుదేశం పార్టీలో కురుబ లకు పెద్దపీట వేసిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కనకదాస హెల్పింగ్ ఫౌండేషన్ చైర్మన్, కురుబ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు ఎండి నాగభూషణం తెలిపారు. గురువారం ఆయన తెలుగుదేశం పార్టీ కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి పంచలింగాల నాగరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. కర్నూల్ పార్లమెంట్ పరిధిలో కురుబలను ఏకం చేసి నాగరాజు విజయానికి కృషి చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అనంతపురం జిల్లాలో హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా పార్థసారథి, పెనుగొండ నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా సవిత ను ప్రకటించడం హర్షినియమన్నారు. తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిని చేసుకుందామని ఎండి నాగభూషణం పేర్కొన్నారు.

## రఘువీరా సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు నేతలు

మడకశిర మేజర్ న్యూస్ : సిడబ్ల్యుసి సభ్యులు డాక్టర్ నీల కంఠాపురం రఘు వీరా రెడ్డి సమక్షంలో గురువారం పల పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.



పాలక వైకాపా, ప్రతిపక్ష పార్టీ టిడిపి పాలన నతో విసిగి వేసారిన రోళ్ళ మండలం కు చెందిన పలువు రు ప్రజానేత, మడకశిర ప్రాంత అభివృద్ధి కారకులు రఘువీరా, మాజీ ఎమ్మెల్యే సుధాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరి రాకను పురస్కరించుకొని రఘువీరా స్వహస్తాలతో పార్టీ కండువా వేసి ప్రతి ఒక్కరిని సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. నియోజక వర్గ వ్యాప్తంగా కలియతిరిగి క్షేత్రస్థాయి గ్రామాలకు వెళ్లి ప్రతి గడప గడపకు వెళ్ళి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుధాకర్ గెలుపుకోసం ప్రచారం చేపట్టి ఆయన గెలుపుకు శక్తి వంచ న లేకుండా పాటుపడతా మని పార్టీ పిరాయించి వచ్చిన శ్రేణులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రోళ్ళ మండల పార్టీ కన్వీనర్ గౌడప్ప, మడకశిర మండలం మార్కెట్ యార్డు మాజీ చేర్మెన్లు గంగులవాయి పాళ్యం ప్రభాకర్ రెడ్డి, బచ్చుల య్య పాళ్యం నరశింహ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల నిర్వహణ భేష్ : వైఎస్ఆర్‌టిఏ హర్షం

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** : అనంతపురం జిల్లాలో 10వ తరగతి పరీక్షల నిర్వహణ చాలా పకడ్బందీగా.. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని సౌర్యాలతో నిర్వహించడం పట్ల వైఎస్ఆర్ టీఏ అనంతపురం జిల్లా శాఖ హర్షం వ్యక్తం చేసింది. ఆర్జెడి ఎద్దుల రాఘవరెడ్డి, డిఈఓ వరలక్ష్మి, ఏడిలు నాగరాజు, కృష్ణయ్య, డిసిఈ బి చైర్మన్ పురుషోత్తం బాబు అసిస్టెంట్ కమిషనర్ ఎగ్జామినేషన్ గోవిందనాయక్, డి ఈ ఓ కార్యాలయ, సమగ్ర శిక్ష కార్యాలయ సిబ్బంది చక్కని సమన్వయంతో ఎటువంటి లోటుపాట్లు లేకుండా సి ఎస్, డివో , ఏడిఓ , సిట్టింగ్ స్క్వాడ్ ల నియామకం నుంచి ఇన్విజిలేటర్ల ఏర్పాటు వరకు అన్ని సవ్యంగా చేయడం జరిగిందన్నారు. పిల్లలకు పరీక్షలు రాయడానికి కూడా మంచి సౌకర్యం చేయడం జరిగిందన్నారు. ఎక్కడా ఎలాంటి చిన్న సంఘటన జరగకుండా నిర్వహించారని వైఎస్ఆర్టిఏ రాష్ట్ర అధ్యక్షులు పి. అశోక్ కుమార్ రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ గౌడ్, రాష్ట్ర నాయకులు రమణప్ప, గోపాల్, రాధాకృష్ణారెడ్డి, రవీంద్రారెడ్డి, వెంకటరెడ్డి, సిద్దప్రసాద్, కృష్ణనాయక్, ,గంగాధరరెడ్డి, విశ్వనాథ్రెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.అదేవిదంగా ఎస్ఎస్సి స్పాటవాల్యుయేషన్ కుడా నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను కోరారు.

# దళితులకు ప్రభుత్వం చేసిన ద్రోహాన్ని ప్రజల్లోకి తీసుకెళ్దాం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** కూటమికి మద్దతుగా ఈనెల 30న గుంటూరులో జరిగే సభకు రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి పెద్ద ఎత్తున తరలి వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు బీసీ ఆర్ దాస్, అమర్ తెలిపారు. గురువారం అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండలాల నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం, నియోజకవర్గ ఇన్చార్జి అమర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దాదాపుగా రూ. 60 వేల కోట్ల నిధులు పక్క దారి పట్టాయని , దళితుల 27 సంక్షేమ పథకాలు రద్దు చేశారని, దళిత గిరిజన ఉద్యోగులను చంపిన విధానం , వైసీపీ వారు చంపి డోర్ డెలివరీ చేసిన పద్ధతిని ఈ విధంగా అనేక దాడులు , అత్యాచారాలు , దౌర్జన్యంగా భూకబ్జాలు చేసి అధికారులపై ఒత్తిడి తెచ్చి రికార్డ్ లు తారు మారు చేసి ఆన్లైన్ లో ఎక్కించుకున్న , అన్నియు వైసీపీ వారు చేసిన దుర్మార్గపు చర్యలను కూలంకుషంగా ఆధారాలతో తేదీల వారీగా ముద్రించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని తెలిపారు. ముఖ్యంగా అంబేద్కర్ విదేశీ ఉన్నత విద్య పథకానికి అంబేద్కర్ పేరు తొలగించి జగనన్న పేరు పెట్టుకోవడం దుర్మార్గమని, దేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా వివరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, సీఎం నరసింహులు , స్వతంత్ర కుమారి , డబ్బల శ్రీరాములు , సి కె పల్లి పల్లి ఆది , కనగానపల్లి ఆది , ఆత్మకూరు శివ , రూరల్ సుబ్రమణ్యం , మున్న , నరసింహులు ,నాగేంద్ర లతో పాటు , రాప్తాడు రామాంజి, నాగభూషణం , రామగిరి తిప్పన్న, కుమార్, శేశంపల్లి రామాంజి పాల్గొన్నారు.

## ప్రజాగళం సభలో చంద్రబాబును కలిసిన గుండుమల..



మడకశిర మేజర్ న్యూస్ : టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబురాప్తాడులో జరిగిన ప్రజాగళం సభకు గురువారం హజరైన తరుణం లో మడకశిర నియోజక వర్గ సమన్వయ కర్త గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్య దర్శి డాక్టర్ శ్రీనివాస మూర్తి లు మర్యాద పూర్వకంగా కలిసిసారు. తొలుత వీరి వురు జిల్లా నేతలు పార్థసార థి, కాల్వశ్రీనివాసులు, మాజీ మంత్రి పరిటా సునీతమ్మ, పల్లె రఘునాథ రెడ్డి తదిత రులతో కలిసి హెలిప్యాడ్ నుండి దిగి వస్తున్న పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికా రు. అనంతరం చంద్రబాబు తో పాటు ప్రజాగళం సభలో పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఉపాధి కూలీ మృతి..

**మడకశిర మేజర్ న్యూస్:** పొట్ట కూటి కోసం వచ్చిన ఓ ఉపాధి కూలీని రోడ్డు ప్రమా దం రూపంలో మృత్యువు కబళించిన సంఘటన గురు వారం రాత్రి చోటు చేసు కుంది. ఈ సంఘటన మడకశిర గ్రామ సమీపంలోని చీపులేటి గ్రామ సమీపంలోని కోళ్ల ఫారం దగ్గర రాత్రి చోటు చేసుకున్న ఘటనలో అశ్వత్ నారాయణ (45) అనే వ్యక్తి మృతి చెందాడు. వివిధ పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంలో మృతుడి అశ్వత్త నారాయణ ఎదురుగా గుర్తు తెలియని కారులో ప్రయాణి స్తూ మార్గ మధ్యలో చీపులేటి గ్రామం వద్ద యాదృచ్ఛికంగా డి కొన్నాయి. ఈ ప్రమాదంలో పావుగడ తాలూకా జోడి అచ్చంపల్లి గ్రామ వాసి అయిన అశ్వత్ నారాయణ అనే వ్యక్తిగా తీవ్రంగా రక్తస్రా వాలతో కూడిన గాయాలతో పడి పోగో ఢీకొన్న కారు లేని పోనీ సమస్యలు వస్తుందన్న సమాచారంతోనో లేదా పోలీసులకు వేధింపులు తట్టుకోలేకను కానీ మొత్తం మీద ప్రమాదం జరిగిన పట్టించుకోకుండా ఆ కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులు తరలి వెళ్ళిపో యారు. కాగా మృతుడు అయ్యవారిపల్లి కోళ్ల ఫారం లో కూలి పనులు చేసుకుని జీవనం సాగిం స్తుంటువస్తున్నట్లు తెలిసిం ది. మొత్తం మీద కారులో వెళ్తున్న వ్యక్తు ఎక్కడికి వెళ్ళున్నారు, ఏసమయంలో ద్విచక్ర వాహనంలో వెళ్తన్న వ్యక్తిని ఢీకొన్నారు తదితర విషయాలు పోలీసుల దర్యాప్తులో తేరాల్సి ఉంది.



## చికిత్స పొందుతున్న విద్యార్థికి సహాయం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాయదుర్గం మండలం 74 ఉడేగోలం గ్రామంలో ఉన్న 10వ తరగతి విద్యార్థి హరిజన రామ్ చరణ్ 74 ఉడేగోళం హైస్కూల్ లో చదువుతున్నాడు. ఆ విద్యార్థికి ప్రమాదము జరగడం వలన ఆ విద్యార్థి కోమలోకి వెళ్ళడం జరిగింది. పబ్లిక్ పరీక్షలు కూడ వ్రాయలేదు. ఆరోగ్య పరిస్థతి దృష్ట్యా బళ్లారి హాస్పిటల్ ఓపిడిలో చికిత్స పొందుతు న్నాడు. తలకి డాక్టర్ లు చికిత్స చేసిన ఫలితం లేకపోవడంతో బెంగళూరు హాస్పిటల్ కు వెళ్ళాలని డాక్టర్లు చెప్పడం జరిగిందని వైద్యానికి డబ్బులు లేక సతమతమవుతూ దాతల కోసం బళ్ళారి ఓపిడిలో దాతల ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నా ఆవిద్యా ర్థికి తమ వంతు సహాయం ఫోన్ పే ద్వారా పంపిన విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ.పెద్దన్న ఆయన మాట్లాడుతూ ఆవిద్యార్థి తల్లిదండ్రులు ఇద్దరు వికలాంగులేనని అటువంటి నిరుపేద కుటుంబానికి ప్రతి ఒక్కరూ అండగ ఉండాలని తమకు తోచిన ఆర్థిక సహాయం అందజేయాలని ఇటువంటి నిరుపేద నిశ్చయలును సామాజిక బాధ్యతగ ఆదుకోవాలని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పిలుపునిచ్చారు.

## ప్రజాగళంను విజయవంతం చేద్దాం



శింగనమల మేజర్ న్యూస్ : సింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమానికి వేలాది సంఖ్యలో సింగనమల మండలం నుంచి బయలుదేరిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు చేపట్టిన ప్రజా గళం కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై శింగనమల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ నీ ఎమ్మెల్యేగా గెలిపించి నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా బుక్కరాయసముద్రం మండలకేంద్రములో ప్రజా గళం కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్న శింగనమల మండలంలో గల దాదాపుగా అన్ని గ్రామాల నుంచి భారీ ఎత్తున కాన్వాయ్ తో బయలుదేరిన సింగనమల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.

## బియ్యం ప్యాకెట్ల అందజేత

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బందికి ఆసుపత్రి స్టాఫ్ నర్స్ మున్నీసా బియ్యం ప్యాకెట్లను గురువారం అందజేశారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బందికి రంజాన్ తోఫా మేరకు వారికి బియ్యం ప్యాకెట్లను అందజేశారు. ఆసుపత్రి పరిధిలో మొత్తం 35 మందికి ఆమె వాటిని అందజేశారు.

# ఉమ్మడి అనంత జిల్లాలో ప్రజాగళం బహిరంగ సభ దృశ్యాలు





## కోడెదూడలో మూత్రశయ శస్త్ర చికిత్స

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన రంగనాథ్ అనే రైతుకు చెందిన కోడెదూడ గత ఆరు రోజులుగా మూత్రం పోయలేదు. మరియు కడుపు రెండు వైపులా ఉబ్బి ఉంది. మండల పశువైద్యాధికారి డాక్టర్ ఏ రమేష్ శ్రీ రంగపురం గ్రామానికి చేరుకొని మూత్రశయం పగిలిపోయి మూత్రమంతా పొట్టలో చేరుకుందని నిర్లక్ష్యం చేస్తే దూడప్రాణానికే ప్రమాదమైన గ్రహించి 1962 పశు వైద్య అంబులెన్స్ ఫోన్ చేయగా కళ్యాణదుర్గం ప్రాంతీయ పశువైద్యశాల నుండి అంబులెన్స్ వచ్చి కోడెదూడను అనంతపురం ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకువెళ్లడం జరిగింది. ప్రాంతీయ పశువైద్యశాలలో డాక్టర్ పద్మనాభం మరియు డాక్టర్ సురేష్ శాస్త్ర చికిత్స ద్వారా పగిలిపోయిన మూత్రశయానికి కుట్లు వేసి, మూత్ర నాలంలో రాళ్లు అడ్డుపడటం వల్ల మూత్రాశయానికి ఫోలీస్ కేతేటర్ అమర్చి మూత్రం సరా సరి యూరినరీ ఫోలీస్ కేతేటర్ ద్వారా మూత్రం బయటకు రావటానికి ద్వారం ఏర్పాటు చేశారు. మూడు వారాల వరకు రైతు జాగ్రత్తగా శస్త్ర చికిత్స గాయాన్ని పరిరక్షించుకొనవలసి ఉంటుంది మూడు వారాల తర్వాత ఈ కేతేటర్ తీసివేసి కుట్లు విప్పడం జరుగుతుంది. ఫ్లూయిడ్స్ మరియు యాంటీబయోటిక్స్ దూడకు ఇచ్చి చికిత్స చేయడం జరిగింది. తిరిగి 1962 వాహనంలోనే కోడెదూడను రైతు ఇంటికి చేర్చడం జరిగింది. పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ మారుతి మరియు విజయ్ కుమార్ ఈ శాస్త్ర చికిత్సలో పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కణేకల్ మండలంలోని ఉడేగోళం గ్రామం వాస్తువ్యులు రామిరెడ్డి కుమారుడు వివాహ (రిసెప్షన్) కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఏపీఐఐసీ ఛైర్మన్, రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి. వివాహ వేడుకల్లో పాల్గొని మూడుముళ్లతో ఏకమైన మీ జంట ఏ ఒడిదుడుకులు లేకుండా కలకాలం అన్యోన్యంగా ఉండాలని నూతన వధూవరులను దీవించారు. స్థానిక నాయకులు వైసిపి శాసనసభ అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డిని శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రూరల్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు మారంపల్లి మారెన్న, ఎర్రగుంట కేశవరెడ్డి, వేమన్న తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మరథం పడుతున్న జనం

**పరిగి, మేజర్ న్యూస్ :** పెనుగొండ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషా శ్రీ చరణ్ ను ఆదరిస్తూ జనం బ్రహ్మరథం పడుతున్నారు. మండల పరిధిలోని కొత్తపల్లి, నర్సాపురం, ముదిరెడ్డిపల్లి, బిరేపల్లి, ధనాపురం, సిరెకొలం, వనంపల్లి, కొత్త నరసాపురం, బీరేపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ప్రధాన వీధుల గుండా రోడ్ షో నిర్వహిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యే గా గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవ్వా తాతల ఆశీర్వాదాలు, సామా న్యులు చూపించే అభిమానం చూస్తుంటే సీఎం జగనన్న చేసిన మేలు వారి చిరునవ్వులో కనబడుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలతో తామంతా చాలా సంతోషంగా ఉన్నామని చెప్పడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ఆయననే మరోసారి సీఎంను చేసు కుంటామని ప్రజలే స్వచ్ఛందంగా చెప్పడం చాలా సంతోషంగా ఉందన్నారు. వారందరూ ఆశించి నట్లుగానే రెండవసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్ర ప్రజలందరికీ మరింత మేలు చెకూర్చే విధంగా జగనన్న పాలన ఉంటుందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నరసింహామూర్తి, ఎంపీపీ సవిత ప్రభాకర్ మరియు సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నియంత్రణకు గ్రామస్థాయిలో అవగాహన పెంచాలి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బాల్యవివాహాల నియంత్రణకు గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, సమిష్టి కృషితో బాల్య వివాహాలు అరికట్టేందుకు కృషి చేయాలని జిల్లా బాలల పరిరక్షణ సమితి సోషల్ వర్కర్ వెంకట్ కుమార్ తెలిపారు. జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ బి. యన్ శ్రీదేవి ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో బాల్య వివాహాల నియంత్రణ, బాలికలపై జరిగే లైంగిక దాడుల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాల నిషేధ చట్టం, బాల్య వివాహాల నిలుపుదలకు 2023 జీవో ఎంఎస్ నెంబర్ 31, 39 పట్ల సూపర్వైజర్లు, ఐసిడిఎస్ సిబ్బందికి దేశానిర్దేశం చేశారు. బాల్యవివాహాలతో బాలికల భవిష్యత్తు అంధకారంలో పడిపోతుందని గుర్తు చేశారు. చిన్న వయసులోనే వారి ఆరోగ్య విషయంలో సమస్యలు ఉత్పన్నమవుతాయని , చదువుకు దూరమై వారి బంగారు భవిష్యత్తు అంధకారమవుతుందని చెప్పారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు అన్ని విధాల చర్యలు చేపడుతున్నా, ఎక్కడో ఒకచోట బాల వివాహాలు జరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని అరికట్టడానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. బాల్యవివాహాల నియంత్రణకు గ్రామస్థాయి నుంచి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని , బాలవివాహాలతో చోటు చేసుకునే అనర్థాల పట్ల వారిలో అవగాహన పెంచాలని తెలిపారు. వివాహాల నియంత్రణ చట్టాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని, బాల్య వివాహాలు ఎక్కడ జరిగినా వెంటనే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కు సమాచారం అందజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఉమారాణి, విజయ్ కుమారి, హాసీనా, యూనిసెఫ్ కోఆర్డినేటర్ కల్పన, జూనియర్ సహాయకులు ధన శేఖర్, ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసంద్రం మధ్య ఎమ్మెల్సీ మాతృమూర్తి లలితమ్మ వైకుంఠ సమారాధన కార్యక్రమము

వేలాదిగా తరలివచ్చిన అభిమానులు,

హాజరైన ప్రజాప్రతినిధులు, ప్రముఖులు,

కన్నీటి పర్యంతమైన అభిమానులు

జనసంద్రం మధ్య స్వగ్రామంలో ముగిసిన వైకుంఠ సమారాధన



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ వై శివరామరెడ్డి మాతృమూర్తి వై లలితమ్మ వైకుంఠ సమారాధన కార్యక్రమము గురువారం నాడు మధ్యాహ్నం ఆయన స్వగ్రామమైన అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం కొనకొండ్ల నందు నిర్వహించారు. ఈ నెల పదమూడో తారీఖున ఎమ్మెల్సీ మాతృమూర్తి వై. లలితమ్మ ఆకస్మికంగా మరణించిన విషయం విధితమే. ఆమె వైకుంఠ సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ స్వగ్రామమైన కొనకొండ్ల గ్రామం నందు శుక్రవారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వేలాది సంఖ్యలో అభిమానులు తరలివచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని దివంగత లలితమ్మకి ఘనంగా నివాళులు అర్పించారు. ఉరవకొండ నియోజకవర్గం లోని ప్రతి గ్రామం నుండి శివరాం రెడ్డి అభిమానులు ఆయన కుమారుడు భీమ రెడ్డి అభిమానులు వేలాది సంఖ్యలో తరలి రావడంతో కొనకొండ్ల గ్రామం జనసంద్రమైనది. అనేకమంది ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుండి పలువురు ప్రజాప్రతినిధులు హాజరై ఉమాదేవమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు ఎమ్మెల్సీ శివరామ రెడ్డి గారిని మరియు వారి సోదరులు సీతారామరెడ్డి, వెంకటరామిరెడ్డి, సాయి ప్రసాద్ రెడ్డి, బాలనాగిరెడ్డి గార్లను పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు ఎమ్మెల్సీ మాతృమూర్తి లలితమ్మ గారు చేసిన అనేక సేవా కార్యక్రమాలను మననం చేసుకున్నారు, ఆమె యొక్క ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు మరియు అనేక దానధర్మాలు అంతేకాకుండా ప్రతి ఒక్కరితో ఆమె చూపిన స్నేహభావము, పేద ప్రజల కష్టాలు తీర్చడానికి ఆమె చూపిన ఔదార్యం అందరికీ ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మరియు కర్నూలు జిల్లాల ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, పెనుగొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ, ఎమ్మెల్సీ మెట్టు గోవిందరెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పోలీస్ శాఖ వారు బందోబస్తు ఏర్పాటు చేసి తగిన ఏర్పాట్లు చేయడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరిస్తూ ఎమ్మెల్సీ శివరామిరెడ్డి ఆయన కుమారుడు యువ నాయకుడు వై భీమ రెడ్డి ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎన్నికల కమిషన్ ఆదేశాలు బేఖాతరు

ఇంటింటా వైసిపి కార్యక్రమంలో వాలంటీర్ ప్రచారం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఎన్నికల నిబంధనలను ఉల్లంగిస్తూ గ్రామ వాలంటీర్ ఇంటింటా వైసిపి ప్రచార కార్యక్రమంలో పాల్గొంటున్న సంఘటన చోటుచేసుకుంది. శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం బూదిలి గ్రామ వాలంటీర్ రమేష్ బుధవారం మండలంలోని గంగాదేవి పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ సర్పంచ్ రామాంజనేయులు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఇంటింటా వైసిపి ప్రచార కార్యక్రమంలో గ్రామ వాలంటీర్ పాల్గొంటూ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీంతో నిబంధనలు ఉల్లంఘించి ప్రచారంలో పాల్గొంటున్న వాలంటీర్ పై పలువురు వాలంటరీ స్వయంగా వచ్చి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నట్లు తెలిపారు, దీనిపై అధికారులు విచారణ జరిపి ఇంటింట ప్రచార కార్యక్రమంలో పాల్గొంటున్న గ్రామ వాలంటీర్ పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీవారి బ్రహ్మ రథోత్సవానికి ప్రత్యేక బస్సులు..

**– సత్యసాయి జిల్లా ప్రజారవాణా అధికారి మధుసూదన్**



**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి శ్రీ లక్ష్మీ నరసిం హస్వామి వారి బ్రహ్మ రథోత్సవం ఈనెల 30న అత్యంత వైభవంగా జరగనుంది. రథోత్సవములకు విచ్చేయు భక్తాదులకు దృష్టిలో వుంచుకుని కదిరి డిపోలో వున్న 110 బస్సులకు అదన ముగా 15 ప్రత్యేక బస్సులతో ప్రత్యేక రవాణా సేవలను ఏర్పాటు చేయను న్నామని సత్యసాయి జిల్లా ప్రజారవాణా అధికారి మధుసూదన్ తెలియజేసారు. గురువారం కదిరి డిపోనందు రథోత్సవం నకు ప్రయాణికులకు కావలసిన సౌకర్యా లపైన ఏర్పాట్లుపై సిబ్బందికి వివరిం చారు. ఈ మేరకు అదనపు బస్సుల వివరాలను తెలియ జేస్తూ.. కదిరి నుండి గోరంట్ల మీదుగా హిందూపురము నందు 20 బస్సులు, నల్లమాడకు 10 బస్సులు, మదనపల్లికి 20 బస్సులు, బెంగు ళూరుకు 15 బస్సులు, పులివెందులకు 7 బస్సులు, తలుపుల 6 బస్సులు, దాదాపు 110 ట్రిప్పులతో బస్సులను త్రిప్పు తామని తెలిపారు. బ్రహ్మ రథోత్సవము నకు విచ్చేయు వేలాది మంది భక్తాదులకు రవాణా సౌకర్యము ఏర్పాట్లపైన కదిరి డిపో సూపర్వైజర్లు, ఉద్యోగులతో ప్రత్యేక సమావేశము ఏర్పాటు చేసిమని తెలిపారు. ధర్మవరం, మడకశిర, హిందూపురం డిపోల నుండి 15 క్రొత్త ఎక్స్ ప్రెస్ బస్సులను తెప్పించుచున్నామని మధుసూదన్ తెలి పారు. ఈ సందర్బ ముగా జీవిమాను సర్కిల్ లోను, వేమా రెడ్డి సర్కిల్, బస్టాండు లోను, సరస్వతి విద్యామందిరము వద్ద ప్రయాణికులకు ఎండ వేడిమి ఉపసమన మునకు ప్రత్యేక షెల్టర్సు వేయనున్నా మని డిపో మేనేజరు మైనోద్దీన్ తెలిపారు. మంచి మీటి సదుపా యము కల్పించ నున్నారు. ప్రయా ణీకులకు ఇబ్బంది కలగకుండా, ప్రతి షెల్టరు లోను ఇద్దరు పోలిసులను (ఆర్టీసీ కానిస్టేబుల్స్ ) మరియు, 2 సేఫ్టి డ్రైవింగ్ శిక్షకులను, 2 వాలం టిర్లను, సుపర్వైజర్లును ఏర్పాటు చేయనున్నా రు. ప్రయాణికులు తమ సురక్షితమైన ప్రయాణమునకు ఆర్టిసీ బస్సులలోనే రావాలని, అక్రమ వాహానాలలో, ఆటోల లో వచ్చి ప్రమాదా లకు, ఇబ్బందులకు గురికావద్దని ప్రజారవణా అధికారి గారు భక్తాదులను కోరారు. ఈ సమావేశమునకు డిపోమేనేజరు మైనోద్దీన్, అసిస్టెంట్ మేనేజరు హరిత, హరిమోహన్, అసిస్టెంట్ ఇంజనీరు రామక్రిష్ణ, తదితరులు పాల్గోన్నారు.

# కలసికట్టుగా టీడీపీ విజయానికి పనిచేద్దాం : మాజీ మంత్రి పల్లె

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా సైనికుల్లా పనిచేయాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.పుట్టపర్తిలోని పల్లె నివాసంలో బుక్కపట్నం మండలం లోని కృషాపురం, మారాల, యాదాలంకపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులతో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. తెలుగుదేశం పార్టీ తీసుకొచ్చిన మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకం ప్రజల్లో మంచి ఆదరణ ఉందన్నారు. 50 ఏళ్లు నిండిన బీసీలకు ప్రతినెల రూ.4000 పించన్ ఇస్తామన్నారు. ఇంట్లో చదివే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో అమ్మకు వందనం పథకం ద్వారా 15000 అందిస్తామన్నారు. ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద ఏటా రూ.18000 మంజూరు చేస్తామన్నారు. ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామన్నారు. అర్హులైన రైతుకు ఏడాదికి పంట సాయం కింద రూ 20 వేలు చొప్పున అందజేస్తామని తెలిపారు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అయన పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో బూత్ స్థాయి ఇన్ ఛార్జ్ లు ,యూనిట్ ఇన్ ఛార్జ్



లు,క్లస్టర్ ఇంచార్జ్ లు ఈ ఎన్నికల్లో అత్యంత కీలకంగా పనిచేయాలన్నారు. ప్రత్యర్థి పార్టీ చేసే కుట్రలను, దొంగ ఓట్లను అరికట్టాలని, మన కార్యకర్తలు అందుకు సంసిద్దులు కావాలన్నారు. మన పిల్లల భవిష్యత్తు కోసం చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో టీడీపి జెండా ఎగరాలంటే పల్లె సింధూరకు ఓటు వేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మల్లిరెడ్డి, గంగాధర్, నారాయణ స్వామి, రెడ్డెప్ప, కిష్టప్ప, ఆంజనేయులు, హరి, నాగరాజు, రవి, అబ్దుల్లా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.